Regd N. H.45 Estd: 1925
GOLKONDA PATRIKA: HYDERABAD

సంవుటి: 8 సంచిక: 218
4 పేజీలు : వెల 0-1-0
హైదరాబాద్: శుక్రవారం
16—9—1955

తెలంగాణా జాతీయ దినపత్రిక

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఏ;

16/9/55

ప్రాజెక్టు ప్రాంతాల అభివృద్ధి

హైదరాబాద్, సెప్టెంబర్ 15

అన్ని ఇరిగేషన్ ప్రాజెక్టులక్రింద అభివృద్ధి కార్యక్రమాలు అమలుకు రాష్ట్ర డెవలప్‌మెంట్ కమిటీయే ఉన్నతాధికార సంస్థయని రాష్ట్రమంత్రివర్గం నిర్ణయించినది.

ప్రతి సోమవారం మంత్రివర్గసమావేశాలతో పాటు వారానికి ఒక మారు డెవలప్‌మెంట్ కమిటీసమావేశాన్ని జరుపాలని మంత్రి వర్గం ఒక నిర్ణయానికి వచ్చినది. (యు.పి.ఐ.)

రచ్చకెక్కిన రాష్ట్ర పి.ఎస్.పి. - ఒకే పేరుతో రెండు సంస్థలు

రామమూర్తి నాయుడు, మహదేవ్ సింగ్ గ్రూపులుగా చీలిక

హైదరాబాద్, సెప్టెంబర్ 15

రాష్ట్ర ప్రజా సోషలిస్టులలో బయలుదేరిన విభేదాలు మునుగులో గ్రుద్దులాట స్థితినుండి రంగం మీదికి వచ్చినవి, ఒకే పేరుతో రెండు రాష్ట్ర పి-ఎస్-పి కార్యాలయాలు తెరువబడి పనిచేస్తున్నవి.

రఘునాథ్ బాగ్‌లో పూర్వంనుండి ఉన్న హైదరాబాద్ స్టేట్ ప్రజాసోషలిస్టుపార్టీ కార్యాలయాన్ని డాక్టర్ రామ్‌మనోహర్ లోహియాను బలపరచేవారు ఆక్రమించుకొని ఉన్నందున రెండవ రాష్ట్రపార్టీ కార్యాలయం హనుమన్ గంజ్‌లో ఏర్పరచబడినది. ఇది పి-ఎస్-పి కేంద్ర కార్యవర్గానికి విశ్వాస పాత్రమైనది.

రెండు కార్యాలయాలు రాష్ట్ర పి-ఎస్-పి వార్షిక సభల జరుపుతామని ప్రకటించినవి. లోహియాను బలపరచేవర్గం కార్యదర్శి ఎల్. నారాయణ నాయకత్వాన సెప్టెంబర్ 28న తేదీన పి-ఎస్-పి వార్షిక సభను జరుపనున్నట్లు, రామ్‌మూర్తి నాయుడు నాయకత్వంలో పని చేసే వారు పి-ఎస్-పి వార్షిక సభను అక్టోబర్‌లో జరుపగలమని ప్రకటించారు. చైర్మెన్ రామమూర్తి నాయుడు, కార్యదర్శి ఎల్. నారాయణకు పి-ఎస్-పి మహాసభను ఆహ్వానించే అధికారంలేదని, అతని దర్యాప్తక్రమము న్యాయవిరుద్ధమని మద్రాస్‌లో జరిగిన ప్రాంతీయ పి-ఎస్-పి తిరుగుబాటుదారుల సభలో పాల్గొన్నందువల్ల ఇతను తన సభ్యత్వాన్ని కోల్పోయినాడని తెలుపుతున్నారు.

చైర్మెన్ రామమూర్తి నాయుడు నాయకత్వంలో రాష్ట్ర పి-ఎస్-పి కార్యవర్గపు తొమ్మండుమంది సభ్యులు. ఇందు సి. మాధవరెడ్డి ఎంపి కలడు. నేడొక నకిలీ ప్రకటనలో డాక్టర్ లోహియాను బలపరుస్తున్న రాష్ట్ర ప్రజా సోషలిస్టులు ఇతర రాష్ట్రాలలోని విభిన్నకులు తాత్విక విభేదాల పేరు మాత్ర సంస్థపై పెన్నాపోటు పొడుస్తున్నారని వ్యాఖ్యానించారు.

సిద్ధాంతి సంబంధమైన విభేదాలు ఉన్నవని విచ్ఛిన్నకారులు చెప్పుకొంటూ తమ స్వార్థమును, అనూయతను కప్పి పుచ్చుకొన దలుస్తున్నారని జాతీయంలో ఇట్టి విభేదాలేవీ లేవని కేంద్ర కార్యవర్గం విచ్ఛిన్న కారకులపై నిరసిస్తూ సముచితమైనదర్యాప్తి తీసుకొన్నదని లేనిచో పార్టీలో క్రమశిక్షణ పూర్తిగా నశించి గందరగోళ స్థితి ఏర్పడేదని ఈ ప్రకటనలోగలదు. దీని పై సంతకాలుచేసిన వారిలో ఆర్. బి. బిడప్, బి. శ. శాస్త్రి, ఎమ్. రామ్ రెడ్డి, శ. వి. నరసింగరావు, ఎ. కృష్ణారెడ్డి, జె. గౌతమరావు, అడవాల నర్సింగ నారాయణ కలరు.

"బాలగాంధి" శ్లోకపఠన వ్యాఖ్యాన ప్రదర్శనము

హైదరాబాద్, సెప్టెంబర్ 15

నారాయణగూడ బాలికలజిల్లాపరిషత్తులలో 13వ తేదీన బాలగాంధి గీతశ్లోక పఠనవ్యాఖ్యాన ప్రదర్శనము గావింపబడెను. 6 సంవత్సరాల ఈ బాలుని జన్మస్థలము విశాఖపట్టణము గాంధీమహాత్ముని ఆశయములను ఉపదేశములను కంఠస్థముజేసి ప్రవచించుటయే ఈనాటిముద్దిరి. సంస్కృతాంధ్రములలో చక్కని సూక్తులు, అభిభాషణములు, ఉపదేశవాక్యములు దారాళముగ వదించి యీ బాలుడు సభ్యుల మన్ననలందుకొనెను. ఈ బాలుని కీర్తి కల్గుటకు కారణము వీరి పితామహులును అభినవ వేమన విమర్శకులునగు లక్ష్మీరెడ్డి గారి శిక్షణయేయని తెలియవచ్చినది.

బళ్ళారి నమస్య

తిరిగి తోడరాదని గురుపాదస్వామి

న్యూఢిల్లీ, సెప్టెం 15

రాష్ట్రాల పునర్ నిర్మాణ సంఘం బళ్ళారినమస్యను తిరుగ తోడేలా కన్పిస్తున్నదని ఇది ఆంధ్రలో చేర్చబడవలెనని సిఫారసు చేయబడినదో మైసూర్ రాష్ట్రంలోని వివిధ భాషల ప్రజలకుత్సు తీవ్రవైషమ్యాలు విస్ఫుటకలవని ఒక ప్రకటనలో మైసూర్ ఎం. పి. గురుపాదస్వామి తెలిపెను.

మీరు బళ్ళారి నమస్య పై మళ్ళా ఎ వార్డు తుదిదని దీనిని తిరిగి తోడటం జుడీషియల్ ఎ వార్డు పవిత్రతను భంగపరచడమే కాగలదని అన్నారు.

రాజాజీ ఆరోగ్యం

మద్రాసు, సెప్టెం 15

మద్రాసు మాజీ ముఖ్యమంత్రి శ్రీరాజాజీ కంటి బాధతో చికిత్సపొందుతున్నారు- ఆయనఆరోగ్యం ఎలాఉందో కనుగొనడానికి మద్రాసు గవర్నర్ శ్రీ ప్రకాశాన్ని ఆయనను కలిసివచ్చారు.

'నందికొండ' అడ్మినిస్ట్రేటర్

హైదరాబాద్, సెప్టెం 15

నందికొండ ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటరుగా శ్రీ ఎస్. చక్రవర్తి ఐ. సి. ఎస్. నియమింపబడగలరని తెలుస్తున్నది.

నెహ్రూ ప్రభుత్వ విధాన ప్రశంస

శాంతియుతసహజీవనమే శరణ్యమని ఈజిప్టు ఉపప్రధాని అభిప్రాయ ప్రకటన

నాగపూర్, సెప్టెం 15

నాగరకత స్థిరంగా నిలుపబడాలంటే శాంతియుత సహజీవనమే శరణ్యమని యీజిప్టు ఉపప్రధానింగ్ కమాండర్ గామెల్ సలీం యిక్కడ విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు. సరైనశాంతి వాతావరణానికిగాను నెహ్రూ పంచశీల సిద్ధాంతంద్వారా అంతర్జాతీయ వివాదాలను పరస్పర సహకారోదనలతో పరిష్కారం కావించుకోవాలన్న విధానమే సజైనదని ఆయన తెలిపారు. ప్రపంచ శాంతికై ఇండియా అనుసరిస్తున్న విధానం అంతర్జాతీయ గౌరవ ప్రతిష్ఠలను నైతిక బలాన్ని అర్జించుకొన్నదనుకూడా గామెల్ సలీంఅన్నారు.

ఈజిప్టు - ఇజ్రాయిల్ శత్రుత్వాన్ని గురించి ప్రస్తావించగా ఆయన మధ్యప్రాచ్యంలో శాంతిరక్షణ గురించి విమీచెన్ సిరాకరించాడు ఇజ్రాయిల్, అరబ్ దేశాలు మధ్యపూర్తి శత్రుత్వం ప్రజలుతుందన్న అభిప్రాయాన్ని ఆయన జలపరచలేదు.

ఇండియాలో స్వాతంత్ర్యానంతరం సాధించిన అభివృద్ధిని గామెల్ సలీం ప్రశంసిస్తూ ఆగ్మశక్తితో భారతదేశం అభ్యుదయపథంలో నడుస్తున్నదన్నారు. దేశసర్వతోముఖాభివృద్ధికోసం ఇండియా అత్యవసరమైన ప్రణాళికలు తయారు చేసిందని పంచవర్షప్రణాళికపై మాట్లాడుతూ ఆయన పేర్కొన్నారు. అలాగే ఈజిప్టులో కూడా ప్రణాళిక తయారైందని, బంజరు భూములు లక్షల గోధుమపొలాలుగా మారుస్తున్నామని, 6 మిలియన్ ఎకరాలు సాగయ్యాయని మరికొన్ని లక్షలు పూర్తి చేసి త్వరలో రెండు మిలియన్ ఎకరాలు సాగుకు తేలుకాయని గామెల్ సలీం అన్నారు.

ఢిల్లీనుండి హైదరాబాద్ వెళ్లుతూ ఈజిప్టు ఉపప్రధాని గామెల్ సలీం యీ ఉదయం సోలోగా విమానాశ్రయం చేరారు. ఆయన 10 రోజులు భారతదేశంలో పర్యటిస్తున్నారు. ఆయన ప్రయాణం చేసిన విమానం ఇక్కడ ఇంజన్ చెడిపోయి ఆగిపోయినందువల్ల హైదరాబాద్ ప్రయాణం 4 గంటలు ఆలస్యమైంది. తూరో విమానం లో ఆయన, ఇతర ప్రయాణీకులు 2గంటలకు హైదరాబాద్ బయలుదేరి వెళ్ళారు.

సోలోగా విమానాశ్రయంలో గామెల్ సలీంకు ముఖ్యప్రదేశ్ ఫీఫ్ సెక్రటరీ శ్రీ ఎల్. పి. సేర్ ఆహ్వానించారు- అక్కడచేరిన ప్రజల హర్షధ్వానాల కాతడు నమస్కారపూర్వకంగా కృతజ్ఞత తెలిపారు.

హైదరాబాద్‌నుండి రేపుగామెల్ సలీం పూనా వెళుతారు. అక్కడనుండి బొంబాయి మీదుగా కరాచీ వెళ్లి పాకిస్థాన్‌లో పర్యటిస్తారు. (యు. పి. ఐ)

పాకిస్తాన్ ఇండియాకు చెల్లింపవలసిన ఋణం

రు. 3 కోట్ల విషయమై త్వరలో తేల్చివేయాలని పబ్లిక్ అకౌంట్స్ కమిటి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 15

పాకిస్తాన్ భారతదేశానికి రుణపడిఉన్నడబ్బునుత్వరలో పరిష్కారం చేసుకొనడానికి భారతప్రభుత్వం పూనుకోవాలని పార్లమెంటు పబ్లిక్ అకౌంట్స్ కమిటికోరినది.

ఈకమిటి చైర్మెన్ వి. వి. గాంధి దీని రిపోర్టును నేడు పార్లమెంటులోనుండు ఉంచాడు. పాకిస్తాన్ భారతదేశానికి రు. 300 కోట్లు చెల్లింపవలెనని ఇంకను క్రితం తాత్కాలికంగా నిర్ణయింపబడి ఉండెను. ఈమొత్తాన్ని తీర్చివేయుటకై చెల్లింపవలసిన తొలిమూడు వాటాల పాకిస్తాన్ ఎంతవరకు చెల్లించే స్థితిలో ఉన్నది లేనిది విచారింపవలసినదిగా ఈ కమిటీ ప్రభుత్వాన్ని కోరుతున్నది. ఈరుణపు తొలివాటా రు. 9 కోట్లు 1952 ఆగస్టు 15 నుండి బకాయిగా కి ఉన్నది.

పాకిస్తాన్ తోరుణవిషయమైనుండి పరిష్కారాన్ని చేసుకొనవలసినదిగా ప్రభుత్వాన్ని కోరినది. అవసరమైనచో ఈసందర్భంలో ఉన్నతస్థాయి సంప్రదింపుల జరుపవలెనని బ్రిటిష్ కు భారతదేశం పెన్షన్లు వేతనాలు సెలవుకాలపు భృతి మొదలగువాటి పైకను మొత్తాన్ని చెల్లించినది. ఈసందర్భంలో పాకిస్తాన్ నుండి భారతదేశానికి 578939 పౌండ్లు అందవలెను.

ఇంకా ఈ రిపోర్టులో భారతదేశం పాకిస్తాన్ వారుగా అంతర్జాతీయ పౌరసత్వమానయాన సంస్థకు 335 నల జాబితాలను చెల్లించినదని అందులో ఈ మొత్తాన్ని ఈ అంతర్జాతీయ సంస్థలంగ భారతదేశానికి చెల్లించవలసి లేక భారతదేశం మూత్తందు ఈసంస్థకు చెల్లింపవలసినచో మొత్తాన్ని కిక్కట్టుగోవడమో చేయాలని కేంద్ర కమ్యూనికేషన్స్ మంత్రాలయం కోరినదని తెలుపబడినది. (యు.పి.ఐ.)

దేశమునకు సహాయముచేసి మీరు సహాయం పొందండి.

హైదరాబాదు రాష్ట్రంలోను, మరియు మనదేశములోని ఇతర ప్రాంతములలోను వరదలు, అగ్ని, భూకంపములు వగైరా వైపరీత్యాలకు నష్టపడినవారికి అత్యవసర సహాయముకొరకు యేర్పాటైన అధికారనిధియగు

హైదరాబాద్
ముఖ్యమంత్రి జాతీయ సహాయతానిధికి

క్రమంగా, ఉదారంగా, విరాళము లివ్వండి.

రాష్ట్రములోని హయిదరాబాదు స్టేట్ బ్యాంక్ అన్ని శాఖల యందును, సహాయతానిధి కమిటీ యొక్క అధికారప్రతినిధులద్వారాను విరాళములు స్వీకరింపబడగలవు. చెక్కులు, మొదలైనవి క్రాస్ చేసి "ముఖ్యమంత్రి జాతీయ సహాయతానిధి [హయిదరాబాదు]" కు ధనం ఇవ్వబడునట్లు వంపవలెను.

కార్యదర్శి,
ముఖ్య మంత్రి జాతీయ సహాయతానిధి కమిటీ,
జనరల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ, హైదరాబాద్.

ఏడాదిలో మూడుసార్లు నర్మదా నది వరదలు

భోపాల్, సెప్టెం 15

ఈయేడాది ఇప్పటికి మూడుసార్లు నర్మదానదిలో వరదలు వచ్చాయి. నిన్న సాయంత్రం వరకట్టం 25 అడుగులుంది.

18 సంవత్సరాలక్రితం ఖాట్‌ఘీబ్ అతిచోలు బాగేశ్వర్ ప్రస్తుతం జరుగుతున్నప్పటికి అక్కడికి ప్రయాణీకులను పడవల్లో చేరవేయడం నిషేధింపబడింది.

నిర్విరామ సైకిలింగ్

రేపు సాయంత్రం 8 గంటలతో పూర్తి

హైదరాబాద్, సెప్టెం 15

26 సంవత్సరాల మహబూబ్ యువకుడు జోసఫ్ పి థోలత్ ప్రపంచపు సైకిలింగ్ రికార్డు 128 గంటలను మించివేయు దీక్షతో నేటి రాత్రి 9 గంటవరకు నిర్విరామంగా 109 గంటలు సైకిలు త్రొక్కడాన్ని పూర్తిచేశాడు. రేపు ఉదయం ఎనమిదిన్నరగంటలకు ఇతడు 132 గంటలుపూర్తిచేయగలడు. గడచిన నాలుగు రోజుల నుండి ఇతన్ని విశేషంగా ప్రజలు చూచివెళ్ళుతున్నారు. (యు.పి.ఐ.)

శాంతికార్యాలకు అణుశక్తి

కలకత్తా శాస్త్రజ్ఞుల గోష్ఠి

కలకత్తా, సెప్టెం 15

కలకత్తాలోని ప్రముఖశాస్త్రజ్ఞులు నిన్న ఇక్కడ సమావేశమై వ్యాధుల చికిత్స, విద్యుచ్ఛక్తి ఉత్పత్తి, మానవ సౌఖ్యాన్ని పెంపొందించడం మున్నగు అణుశక్తి శాంతియుత ప్రయోజనాల అవకాశాలను పరిశీలించారు.

కలకత్తా విశ్వవిద్యాలయ సైన్సు కళాశాల ప్రముఖ అణు పరిశోధకుడు ప్రొ॥ బి. డి. నాగ్‌చౌధరి ప్రసంగిస్తూ ప్రస్తుత పారిశ్రామికీకరణపు రేటులో భారతదేశంలోగల బొగ్గుబంధాలు విని యోగించబడుతాయని 25 లేక 30వీడ్లు మాత్రమే పడుతుందని, అణుశక్తి వినియోగ అవకాశాలను శోధిస్తేనేగాని అది అభివృద్ధి నిలిచిపోవడాన్ని మరిచిపోవడం అన్నారు.

"భారతదేశంలో యురేనియం ధోరియం సంపద ఎక్కువగానుండి, జాబితాన ప్రకారంగా వినియోగించుకొంటే అణుశక్తి దేశంయొక్క విద్యుచ్ఛక్తి బొగ్గు అవసరాలను తీర్చడం సమీపంలోఉంటుంది" అని ఆయనన్నారు.

"శాంతి కార్యాలకు అణుశక్తి" ప్రదర్శనసందర్భంలో నిర్వాటుచేయబడిన గోష్ఠిసందర్భంలో ప్రొ॥ చౌధరి ప్రసంగిస్తూ ప్రస్తుతం అణుశక్తిని ఉత్పత్తి చేయడానికి అయ్యే ఖర్చు తక్కువ కాకపోయినా ఇక 10 సంవత్సరాలలో అది చౌకఅయ్యే సూచనలు కానవస్తున్నవని ఆయనన్నారు-

చిత్తరంజన్ కేన్సర్ ఆసుపత్రి డైరెక్టర్ డా॥ ఎస్. మిత్ర ప్రసంగిస్తూ కేన్సర్ వ్యాధి (రాచపుండు) చికిత్సకు అణుశక్తి వినియోగం యిటీవల కనుగొన్నదేనన్నారు- ఈ వ్యాధి పూర్తిగా నిరోధింపబడవన్నా ఐసోటోప్‌ల ఉపయోగంతో కేన్సర్ చికిత్సశాల తేలిక చేయబడింది-

కలకత్తావిశ్వవిద్యాలయ రేడియో ఫిజిక్స్ మరియు ఎలక్ట్రానిక్స్ శాఖాధ్యక్షుడు డా॥ ఎస్. కె. మిత్రాహుడ ప్రసంగించిన ఈ సమావేశానికి కలకత్తా విశ్వవిద్యాలయ వైస్‌చాన్సలర్ ప్రొ॥ ఎస్. కె. సిద్ధాంత అధ్యక్షత వహించారు-

టీచర్ల సమ్మె

హింగోలి, సెప్టెం 15

మేనేజింగ్ కమిటీ ప్రవర్తనవల్ల నిరసనగా మూనిక్ మెమోరియల్ స్కూలు లోని 8 గురు టీచర్లు సోమవారంనుండి సమ్మె చేస్తున్నారు. మేనేజింగ్ కమిటీ అనవసర జోక్యాన్ని నిరసించడమే జీతాన్నష్టపరుచుకొనడానికి సిద్ధపడడానికి కారణం. (ఎ. ఎన్. ఎస్)

[8వ కాలం తరువాయి]

కొనుట్టు తెలిసిన. వీరిలో 34 మంది ఉద్యోగులు చేయబడినట్లు అని తెలిపారు. ద్వితీయ పంచవర్షప్రణాళికా కాలంలో ప్రతి జిల్లాలో ఒక కళాశాల తెరచే ప్రతిపాదన ఉన్నదని ముఖ్యమంత్రి చెప్పుకొచ్చారు.

ఈశాన్య సరిహద్దు ప్రాంతంలోని తిరుగుబాటు దారులు

అస్సాం రైఫిల్స్, సైనికదళాలచే నిర్మూలన చర్యలు

షిల్లాంగ్, సెప్టెంబర్ 15

ఈశాన్య సరిహద్దు మణిపూర్ ప్రాంతములోని ట్యూన్‌సంగ్ సరిహద్దు జిల్లాలో సైనికమూలలోగల లోయ్యేపు, భిక్కియగ్రామాలలోని నాగజాతి తిరుగుబాటు దారుల స్థావరాలపై దాడిచేసి భారత సైన్యం మరియు అస్సాం రైఫిల్స్ దళాలు ధ్వంసంచేసినవని నేడు అధికారికంగా తెలుపబడినది.

ఈతిరుగుబాటు వారుల తుడచివేత కార్యక్రమంలో 14 మంది దుండగులు మరణించారు, 30 మందికి గాయాలు తగిలినవి. గాయపడినవారిలో తిరుగుబాటుదారుల నాయకుడు కలదని భావింపబడుతున్నది. ఇతనుయెంబెట్ గ్రామానికిచెందినవాడట.

రెండవ ప్రపంచ యుద్ధకాలంనాటి ఆయుధాలుగా గుర్తుపట్టబడిన నాలుగు రైఫిళ్ళనుకు తిరుగుబాటుదారులు వారి పోయి వదలివేశారు. ప్రభుత్వంపట్ల విశ్వాసపాత్రులుగా ఉంటూజీవిస్తున్న నాగులకుండి వీరు వనూలుచేసి కూడ పెట్టిన ధాన్యపు నిలువలు ప్రభుత్వం వైపకంచేసుకొన్నది. ఈప్రాంతాలలో ఇంకా తిరుగుబాటుదారులై గాలింపు జరుగుతున్నది. తిరుగుబాటు శక్తులన్నీ లొంగిపోవడమో లేక నిర్మూలింపబడుటమో జరిగే వరకు ఈసైనికచర్యలు కొనసాగుతూ ఉండగలవు.

అస్సాం రైఫిల్స్ మరియు సైనికదళాల కృషి విజయవంతమవుతుండటం గ్రామస్తులు శాంతి ప్రియులను నాగులకు ధైర్య విశ్వాసాల పెంపొందిస్తున్నది. ఒక గ్రామంలో తిరుగుబాటు దారులకొనగా ప్రజలేవారిని తరిమివేశారని ఒక వార్త తెలుపుచున్నది.

ఒరిస్సాలో తిరిగి రాకపోకలు

వరదప్రాంతాల్లో అహోరాత్రాల కృషి ఫలితం

కటక్, సెప్టెం 15

అహోరాత్రాలూ పనిచేసి ఒరిస్సా ప్రభుత్వం వరద బాధితమైన ప్రాంతాలన్నింటా తిరిగి రోడ్లరవాణా, రైలు రవాణా, ఇతర కమ్యూనికేషన్ల సౌకర్యాలను ఏర్పాటుచేయగలిగింది.

ఒరిస్సాలోని 6 ప్రధాన నదులు పొంగినందున విస్తరించిన వరదల్లో చిక్కుకున్న 10 లేదా అంతకు ఇప్పటికి కాపాడబడ్డారు. వీరినపుడు బెంగాల్ పంపిన బోట్లు, డింగీల్లో సురక్షిత ప్రాంతానికి చేరవేస్తున్నారు.

చైనా- అమెరికా చర్చలు

చైనా రాయబారి సూచనకు అమెరికా రాయబారి నిరాకరణ

జెనీవా, సెప్టెంబర్ 15

పౌరుల విడుదలవిషయమై తన వారంనాడు చేసుకొన్న ఒడంబడిక పూర్తిగా అమలుజరుగనిదే చైనా అమెరికా సంప్రదింపులు యిరువురమన్యత్మిత్ర ఎత్తుకోవడం చాల తొందరపాటని అమెరికా రాయబారిఅల్కెస్సిస్ జాన్సన్ అన్నారు.

ఉభయరాయబారుల సమావేశం ఎజండాలోని రెండవఅంశమైన ముఖ్య సమస్యలపర్యటకు దిగాలని చైనారాయబారి వాంగ్‌పింగ్‌నాన్ చేసిన సూచనపై ఆయన అలా అన్నారు.

వచ్చే మంగళవారంనాడు జరిగే సమావేశంలో వ్యాపార విషయం ప్రస్తావించాలని తరువాత అమెరికా పౌరులు ప్రతిఫలమధ్య ఉన్నతాధికార సమావేశంజరగాలని నారాయబారి నిన్న సూచించాడు.

సంగీతనృత్య పాఠశాల తరఫున నేటి సాయంత్రం 6-30 లకు విద్యాశాఖ ఏకపాత్రాభినయకర్త డా॥ చంద్రశేఖరం ఆంగ్ల, ఆంధ్ర భాషల్లో తమ ప్రదర్శనల నిత్తురు.

కార్పొరేషన్ల బిల్లులోని 196 క్లాజుల ఆమోదం

కొన్నిక్లాజులపై మాత్రమే తీవ్ర చర్చ

జరిగిన వైనం

హైదరాబాద్, సెప్టెం 15

ప్రస్తుత అసెంబ్లీ సమావేశంలోకల్లా ప్రధానమైనహయిద్రాబాద్ కార్పొరేషన్ బిల్లు చర్చ నేడు గమనార్హమైన అభివృద్ధిని చూపినది. 196 క్లాజులు అనగా 262 నుండి 456 క్లాజులు ఈరోజు ఆమోదింపబడినవి.

263 క్లాజునుండి 362 వరకు 364 క్లాజునుండి 417 వరకు ఎట్టినవరణలు ప్రతిపాదింపబడలేదు- లేనిచో నేటి చర్చయూ మరింత సుదీర్ఘంగా ఉండేది. అసెంబ్లీ రేపు 2-30 నిముషాలకు తిరిగి సమావేశమవగలదు-

శేషాద్రి (కాంగ్రెస్) 231 క్లాజు తర్వాత చేర్చుటకై కొత్తక్లాజులు ప్రతిపాదించాడు. ఇవి నగరంలో ప్రవేశించే ప్రతిశకటము మరియు జంతువుపైటోల్ టాక్సును చేయుటకు ఉద్దేశించబడినవి. కొందరు ప్రతిపక్షసభ్యులు అక్టర్ హుసేన్‌తో సహా టోల్ టాక్సు వెయ్యకూడదని దీనిపట్ల నిలదీశారు. నగరపాలక సంఘం అభిప్రాయసేకరణల ఇవి తొలిమెట్లకు తగినవన్నా కాకపోవచ్చని అభివృద్ధి పొందిన పలుదేశాలు దీని రద్దు చేసినవని భారతదేశంలో కొన్ని రాష్ట్రాలలో ఇదివరకులో గలదని అయన ఇది అంతభారమైన పన్నుకాదని దీనివల్ల సాలీనా 35 లేదా మూడు లక్షల ఆదాయం ఉండగలదని ఇదిముత్తుండు రద్దుచేయబడవలని ఉన్నా దీనికి ప్రత్యామ్నాయంగా ఇతర ఆదాయ మార్గాల చూడవలెనని అన్నారు-

ఈ క్రొత్తక్లాజు ఆమోదింపబడినది కొంతదూరం లేనిన మరొకక్లాజు 428. ఇది ఇల్లుకట్టుకొనదలచిన వ్యక్తి కమిషనర్‌కు దాఖాస్తాను అందజేయడంతోపాటు వినియోగించే సాధుగ్రివరాలనూడా తెలుపాలని కోరుతున్నది- అక్టర్ హుసేన్ (పి-డి-ఎస్) దీనిపై ఇవన్నీ వివరాలిచ్చేడం కష్టంతోకూడుకొన్న పనిఅని ఇందువల్ల క్రొత్తగా ఇండ్లుకట్టడము తేవని దెబ్బతినగలదని అనినికి ఇచ్చుగలదనిఇందు మరుమారుగా చౌకగా అనుసరించబడేలను విధైనుల మనినిపాలిటీ అందచేయడం కానుంటుందని అన్నారు- స్థానికస్వపరిపాలనామంత్రి శాస్త్రీయమైన పద్ధతులలో ప్లానుప్రకారం గ్రేటర్ హయిద్రాబాద్‌ను నిర్మించడానికి ఈసంబంధనలు వివరాలు అవసరమని అన్నారు.

క్లాజు 429 నుండి 453 వరకు ఎట్టి సవరణలు లేకుండా ఆమోదింపబడినది- (ఎ-ఎన్-ఎస్, యు-పి-ఐ)

ప్రతిజిల్లాకొక కళాశాల

రెండవ ప్రణాళికాకాలంలో సాధ్యమని ముఖ్యమంత్రి వివరణ

హైదరాబాద్, సెప్టెంబర్ 15

రాష్ట్రపు ద్వితీయ పంచవర్ష ప్రణాళికను సిద్ధంచేయుటకు ప్రభుత్వానికి రు. 63412-8-0 ఖర్చుఅయినదని ముఖ్యమంత్రి రామకృష్ణారావుగారు నేడు అసెంబ్లీలో ఒక ప్రశ్నకు సమాధాన మిచ్చారు.

ప్రణాళికా రచనలో ట్రావెలింగ్ అలవెన్సుగా ఆఫీసర్లకు రు. 23 వేలు, కాగితానికై రు. 16 వేలు- ప్రింటింగ్‌కై రు. 17 వేలు ఖర్చు అయినవి.

ముఖ్యమంత్రి మరో ప్రశ్నకుసమాధానమిస్తూ రాష్ట్ర కార్మిక మంత్రి డాక్టర్ మేస్కోటే గత జూన్‌లో కేంద్ర ప్రభుత్వం తరఫున బరోడాలో కార్మికశాఖ అతని ఖర్చుతో భారతప్రభుత్వమే భరించినదని సూచించారు.

కార్మికశాఖ ఉపమంత్రి ఎమ్. ఎస్ రామలింగం పూర్తా ప్రాజెక్టుకింద జలవిద్యుచ్ఛక్తి ఉత్పాదక కేంద్రాన్ని నిర్వహించే ప్రతిపాదన ఉన్నదని ప్రాజెక్టు పని ప్రారంభించిన నాలుగు సంవత్సరాలలోగా ఈ కేంద్రస్థాపన సాధ్యం కాగలదని నీటి పారుదలమరియు విద్యుచ్ఛక్తి ఉత్పాదనవల్ల నల్గొండ, బీదర్ జిల్లాలు లాభం పొందగలవని అన్నారు. "ఎలక్ట్రిసిటీశాఖ యొక్క 78 మంది ఉద్యోగులకు జోటీసు ఇవ్వబడినది కర్వాత ఇవి ఉపసంహరింపబడినవి. సమర్థతకు హెచ్చింపు ఉద్యోగులకు జీతాలు పెంచడం 25 నుండి 30 సంవత్సరాల సర్వీసు పూర్తిచేసినవారిపైన చేయబడగలదు. అయినాఇంకా వీరి కేసులు విచారణలో ఉన్నవి." అని తెలిపారు వీరు.

వి. డబ్ల్యు. డి. మంత్రి డాక్టర్ మేస్కోటే గత సంవత్సరం సెప్టెంబర్‌లో తొలగించిన అధికవర్షాలల్లో 30

[8వ కాలం చూడండి]

రు 6/-లకు రిస్టువాచ్ ట్ల

15 జాయల్స్ "Chain System" రిస్టువాచ్ కొరకు నేడే వ్రాయండి 5 సం॥ గ్యారంటీ యివ్వబడును. పోస్టేజి రు 1/- అధికము.

Standard Watch Co.
Jamma Masjid, Delhi-6.

ఉభయదేశాల చర్చలు శాంతి ప్రతిపాదకములే

కోనార్డు అడినోవర్ ప్రకటన

బాన్, సెప్టెం 15

పశ్చిమజర్మనీ ఛాన్సలర్ కోనార్డు అడినోవర్ నిన్న రష్యాపశ్చిమ జర్మనీ ఒడంబడికపై సంతకాలుండిన పిమ్మట మాస్కోనుండి బయలుదేరి రాత్రి యిక్కడికిచేరాడు. వెంటనే ఆయన విలేఖరులతో మాట్లాడుతూ రష్యాలోని జర్మన్ యుద్ధఖైదీల పరటాణాంపునకు రష్యాప్రధాని బుల్గానిన్ యీపాటిరోజున్నర్యలు తీసుకున్నాడని రోజుల మాస్కోచర్చల సామాన్యమయినవి కావనీ ఈ ఒడంబడిక ద్వారా పశ్చిమజర్మన్ తన నిరూపణ చూపితే రష్యాలోని ఇతర జర్మన్లను కూడా విడుదల చేస్తాడని బుల్గానిన్ హామీయిచ్చాడని తెలియజేశాడు.

కోనార్డు అడినోవర్ నిన్న ఉదయం 10గంటలకు మాస్కోనుండి కాకాకు బయలుదేరాడు. ఆయన ఈ సందర్భంలో మాస్కో రేడియోనుండి మాట్లాడుతూ ఉభయదేశాల ప్రజలకు ప్రయోజనకరంగా ఒడంబడిక జరిగినందుకు ప్రపంచశాంతికే కాము పనిచేశామని అన్నాడు. బెర్లిన్‌నివీడోర్కులు విడనం చేయలేదుగాని, అడినోవర్ రేడియో ప్రసంగములో వికీభవిస్తున్నట్లు తెలిపాడు. విమానాశ్రయానికి అక్కి రాజ్యాశ్రయ రాయబారులు ఇతర సోవియట్ అధికారులుకూడా వచ్చి అడినోవర్‌కు వీడ్కోలు ఇచ్చారు.

— —

వై. ఎం. సి. ఏ. కృషిప్రశంస

శతవార్షికోత్సవ సభలో ప్రసంగాలు

హయిద్రాబాద్, సెప్టెం 15

భయభ్రాంతి పీడితమయిన ఇప్పటి ప్రపంచములో పరస్పరం అవగతం చేసుకొని స్నేహపూర్వకంగా జీవించడానికి అవకాశాలు కల్పించాలి అని ముఖ్యమంత్రి డా॥ బూర్గుల రామకృష్ణారావుగారు వై. ఎం. సి. ఏ, శతవార్షికోత్సవాల సమావేశములో పేర్కొన్నారు. సుహృద్భావ విస్తరణకు వై. ఎం. సి. ఏ. కృషినాయన అభినందించారు. ప్రజల ఆర్థిక సాంఘిక స్థాయిని అభివృద్ధి పరచు ఆయన ప్రణాళిక ఉయిన కార్యక్రమంలో సేదోడుగా పనిచేస్తూ వై. ఎం. సి. ఏ. గౌరవాన్ని అర్జించుకుందని ఆయన అన్నారు. ప్రపంచ సేవకు వై. ఎం. సి. ఏ ఇతోధికంగా పూనుకోవాలని ఆయన ఆశించారు.

కార్మికమంత్రి డా॥ మేల్కోటే కూడా ప్రసంగించారు.

హయిద్రాబాదు రేడియో డైరెక్టరు ఎం. వి. రాజగోపాల్ ప్రసంగిస్తూ ప్రేమ, పాత్రాత్రాన్ని యువజనుల్లో పెంపొందించడానికి వై. ఎం. సి. ఏ- చేస్తున్న కృషిని తెలిపారు.

ఆటలపోటీల్లో బహుమతులు పొందినవారికి బహుమతి ప్రదానంతో వై. ఎం. సి. ఏ- శతవార్షికోత్సవాలు నిన్న తితో ముగిసాయి-

(ఎ.ఎన్-ఎస్)

— —

బిహార్ మంత్రివర్గం

అవిశ్వాస తీర్మానం ఓటమి

పాట్నా, సెప్టెం 14

రాష్ట్ర పి-ఎస్- పి- అధ్యక్షుడు మాయా ప్రసాద్ సింగ్ తెచ్చిన బిహార్ మంత్రివర్గం మీది అవిశ్వాస తీర్మానం 219 ఓట్లు ప్రతికూలంగాను 50ఓట్లు అనుకూలంగాను వచ్చి ఓడిపోయింది'

సమయ పం॥ అధిక భాద్రపద బు ౫
ప. 11-28 పూర్వ ఉ. 7-28
మ. వ. 2-42 మొ; 4-18 వరకు.

అశ్రద్ధ వద్దు

ఏదిశోభాదాయకమో అదియే చేయదగును. తన జీవనము శోభించునట్లు దాత ఈయవలెను. కాని ఇచ్చుదానిని శ్రద్ధతో ఈయవలయును. అశ్రద్ధతో ఎన్నడూ దానము చేయవద్దు. జ్ఞానపూర్వకముగా దానము జరుగవలయును.

—వినోబా

గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 4280

1955 సెప్టెంబర్
16 శుక్రవారము

హిందీ ప్రచారము

హిందీభాషను రాష్ట్రభాషగా ఆమోదించి అయిదు

సంవత్సరములు పూర్తయినవి. ఇన్నాళ్ళు రాష్ట్ర భాషయగు హిందీ భాషను దైనందినోపయోగమునకు అర్హమగు భాషగా తయారు చేయుటకు జరిగిన కృషి మాత్రము నూరింట అయిదుపాళ్ళయిన లేదు. కాని హిందీ భాషను ప్రతివారు సేర్వవలెనను నినాదము మాత్రము భీకరముగ ప్రచారమైనది. ఈ భీకర ప్రచారము వలన దక్షిణ భారత దేశమునందు హిందీకి వ్యతిరేక వాతావరణ మేర్పడినఅంశమును యీ నాటికినీ హిందీవాదులు గుర్తించుట లేదు.

హిందీని అంతరరాష్ట్ర భాషగా అమలుపరచుటకు అనువైన నిర్మాణాత్మక చర్యలను ప్రభుత్వముగాని, అనధికార సంస్థలుగాని గైకొనుట లేదు. ప్రాంతీయ భాషలకు హిందీ వ్యాప్తివల్ల నష్టమేర్పడదని ఒక వంక హామీ యిచ్చుచు నే బోధనాభాషగా హిందీని (ఇంగ్లీషునకు బదులు) ప్రవేశపెట్టవలెనని కొందరు ప్రచారము చేయుచున్నారు. ప్రకటనలు, ప్రతి ప్రకటనలు, ఉపన్యాసములు మినహాయించి హిందీ వ్యాప్తికి వైజ్ఞానిక ప్రచారము లోపించుచున్నది. హిందీ భాష యనినంతనే ఎవరికీ ఏవగింపు లేదు. ప్రకటనలు, ప్రతిప్రకటనల వల్లనే లేనిపోని యేవగింపు కలుగుచున్నది.

రాష్ట్రాల పునర్నిర్మాణము వలన భాషా విభేదాలు పెరిగిపోవునని కొందరు అభిప్రాయపడుతున్నారు. హిందీ వ్యాప్తికి రాష్ట్రాల పునర్నిర్మాణము ఆటంకమగునని వారు భావించుటవిచిత్రమే. ఏలయన, రాష్ట్రభాషయగుహిందీ ఇప్పటి రాష్ట్రములకు ఎంత అవసరమో భాషారాష్ట్రము లేర్పడిన తరువాత ఏర్పడు రాష్ట్రములకుకూడ అంతయే అవసరము. ప్రాంతీయ భాషాప్రాతిపదికపై రాష్ట్రము లేర్పడిన మాత్రమున హిందీ వ్యాప్తి కుంటుపడునని యనుకొనరాదు. ప్రజలలో హిందీ ప్రాముఖ్యమును, ప్రాధాన్యమును తెలియజెప్పు డాక్యుమెంటరీ చిత్రం ఇప్పటివరకు ఒక్కటియైన తయారు చేయబడలేదు. చలన చిత్రముల ద్వారా ప్రచారము యెంతో సులభసాధ్యమని యెల్లరెరింగియే ఇట్లు జరుగుట శోచనీయము. ఈ అయిదేండ్లలోను హిందీ భాషను ప్రాంతీయ భాషల సహాయముతో సునంపన్నము కావించి సాంకేతిక పదముల తయ్యారీకూడ పూర్తి కావించుటకు చర్యలు తీసుకొనియే యుండవలసినది; కాని హిందీ భాషాప్రచారము హిందీభాష ప్రచారములోలేని రాష్ట్రములను దృష్టిలో ఉంచుకొని జరుగుటలేదు. అనుట అనమంజసమగాదు, హిందీ భాషలో నిష్ణాతులైన పత్రికారాహులు, దేశమంతటా హిందీ నిష్ణాతులే కలరని అనుకొనుచున్నారు. ఒక్క హిందీ తప్ప దేశమున మరేభాషయు ప్రధానము కాదను తత్వమును కొందరు హిందీ వాదులు ప్రదర్శించుటవల్లనే హిందీ వ్యతిరేక తత్వము కొన్నిచోట్ల ప్రబలుచున్నది. ప్రతి హిందీ వాదియు మరొక ప్రాంతీయ భాషను సేర్పుట యీ వ్యతిరేకతకు విరుగుడు కాగలదు.

రాష్ట్ర వ్యవహారములన్నియు ప్రాంతీయ భాషల్లోను అంతరరాష్ట్ర వ్యవహారములు హిందీలోను సాగింప వలయునని ప్రస్తుతపర్పాటు. దీనికై ఉద్యోగులకు హిందీ నేర్పుట కెట్టి చర్యలు గైకొన బడుచున్నవి? కార్యాలయములందు పనిచేయుచున్నవారు హిందీ నేర్చుకొనుటకు ప్రభుత్వానుమతితో ఒక్క గంట సేపు హిందీ తరగతులను కార్యాలయములందే నడుపుటకు హిందీ ప్రచార సంస్థలు పూనుకొనినచో ఇంగ్లీషు స్థానమున హిందీని ప్రవేశపెట్టుటకు అనువైన వ్యక్తులను తక్కువ వ్యవధిలో యెక్కువమందిని తయారుచేయవచ్చును.

నిర్మాణాత్మక మగ హిందీని ప్రచారమునకు తెచ్చుట కాలోచించుటపోయి రాష్ట్రభాషను ఒక 'రాజకీయ సమస్య'వలె ఆలోచించుట అలవాటగుట అక్రమము. మొన్న హిందీ దినోత్సవసభలో రాష్ట్ర మంత్రి ఒకరు హిందీ వ్యాప్తి కుంటు పడును కావున ఫజులీ కమిషన్ సిఫారసులను మరో అయిదేళ్ళవరకు అమలు జరుపరాదని అభిప్రాయము వెల్లడించుట ఇటువంటిదే. భాషారాష్ట్రాల నిర్మాణము అయిదేళ్ళు వాయిదా వేసినను యీ లోగా హిందీని వ్యాప్తికి తేగలరను నమ్మకముగాని, హామీగాని యెక్కడిది? కావున రాష్ట్రభాషను గౌరవ స్థాయికి తెచ్చుటకు ప్రభుత్వములును, అనధికార హిందీ సంస్థలును ప్రాంతీయ భాషల వారి మనస్సులు నొవ్వకుండునట్లు నిర్మాణ కృషి జరుపవలెను. కాకున్నచో రాజ్యాంగమునందు నిర్ణయింపబడిన 15 సంవత్సరముల వ్యవధి దాటినను హిందీ భాష స్థాయి ఇప్పటి స్థాయికన్న ఒక్క మెట్టు యెక్కువ కూడ కాజాలదు.

హిందీ వ్యాప్తికోసం ఐదేళ్లు రాష్ట్రాల పునర్నిర్మాణం నిలుపాలట

హిందీ దినోత్సవ సభలో శ్రీ వినాయకరావు విద్యాలంకార్ సూచన

హయిద్రాబాద్, సెప్టెం 15

హిందీ దినోత్సవ సందర్భంగానిన్న తిలక్ మెమోరియల్ హాలులో జరిగిన బహిరంగ సభకు అధ్యక్షత వహిస్తూ అసెంబ్లీ స్పీకర్ శ్రీ కాశీనాథరావు వైద్యా హిందీ ప్రచారంలో తీవ్రమైన కట్టుబాట్లు కూడవని కార్యకర్తలకు హెచ్చరించారు. 1949 లో సెప్టెంబరు 14ననే రాజ్యాంగ రచనతో దేవనాగరి లిపిలో హిందీని రాష్ట్రభాషగా ఆమోదించింది.

హిందీని రాష్ట్రభాష అంటుంటే కొంత దురభిప్రాయాలు ప్రబలుతున్నట్లున్నదంటూ శ్రీ వైద్యాహిందీని అంతరరాష్ట్ర భాష అని వాడి అన్ని 14 ప్రాంతీయభాషలను రాష్ట్రభాషలుగా పిలువడంవల్ల హిందీ ప్రాతికూల్యం కొంత నశించగలదని ఆయనఆశించారు.

శ్రీవినాయకరావు విద్యాలంకార్ ప్రసంగిస్తూ ఇంగ్లీషుకు బదులు హిందీ అంతరరాష్ట్ర భాషగా వాడుకలోకి రావాలన్నారు. హిందీలో శాస్త్రీయ సాంకేతిక పదాలులేని కొరతను ప్రస్తావించి ఆయనఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఉర్దూ విషయమందు జరిగినట్లు అన్నిపదాలను తర్జుమా చేయడమో లేక ఇంగ్లీషు పదాలను యథాతథంగా వాడుకోడమో జరగాలని సూచించారు. హిందీలో కూడా ఇంగ్లీషు సాంకేతిక శాస్త్రీయ పదాలను వాడుకోవాన్నే ఆయన బలపరిచారు.

ఫజాలీకమీషన్ సిఫార్సులను ప్రస్తావించి యీ రాష్ట్రాల పునర్నిర్మాణం తర్వాత భాషావివాదాలు పెరగవచ్చునని శ్రీ వినాయకరావు అనుమానం వెల్లడించారు. దేశంలో నమైక్యతా సాధనకు ఉత్తమ మార్గమైన హిందీని వ్యాప్తిలోకి తెచ్చే నిమిత్తం రాష్ట్రాల పునర్నిర్మాణం మరో రెండు సంవత్సరాలు వాయిదా వేయాలని శ్రీ విద్యాలంకార్ అభిప్రాయం వెల్లడించారు. ప్రథమ పంచవర్ష ప్రణాళికలో హిందీ వ్యాప్తికై ఎట్టి కేటాయింపుజరుగలేదు కాయన విమర్శించారు. కాలేజీల్లో హిందీని బోధనాభాషగా ఉంచడానికి ప్రస్తుతం వివిధ పుస్తకాల హిందీలో లభించడంలేదన్న కీర్యాదు ఉన్నదనీ ద్వితీయ ప్రణాళికలో ఇందుకు తగు పరిష్కారం లభించాలనీ అధికారులు కూడా ప్రతిరోజూ 'అధికం పనికంటల్లో ఒకగంటను కేటాయించి హిందీ నేర్చుకోవాలనీ ఆర్థికమంత్రిశ్రీవిద్యాలంకార్ కోరారు.

చైనాలో అధికపోట్ల వార్తాపత్రికలు ఇంగ్లీషులో ప్రచురించే ఆచారం ఉండేదనీ ఈ ఆచారాన్ని చైనాప్రభుత్వం నిరోధించినందున అన్ని పత్రికలు చైనాభాషలోనే ప్రచురితమౌతున్నాయనీ అసెంబ్లీ ప్రతిపక్ష నాయకుడు శ్రీ బి. డి. దేశ్‌పాండే తమ ప్రసంగంలో తెలిపారు. ఇంగ్లీషును తొలగించి హిందీని ప్రవేశపెట్టడం మన దేశంలో చాలా కష్టమైన విషయం గనుక జాగ్రత్తగా వ్యవహరించాలని ఆయన సూచించారు.

పండిత వంశీధర విద్యాలంకార్ హిందీవల్ల ప్రాంతీయభాషలు నష్టపోవని హామీఇచ్చాడు. హిందీ ప్రచారసభ అర్థసైజింగ్ కార్యదర్శి శ్రీయుద్ధవీర్ శ్రీరాంశర్మగార్లు కూడా ప్రసంగించారు. (ఎ.ఎన్-ఎస్)

స్కౌట్ల సంఘసేవ

పాడ్‌నగర్, సెప్టెం 15

భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ అసోసియేషన్ బాలభటుల వార్షిక ఎక్స్‌కర్షన్ ఆదివారమునాడు యిక్కడ జరిగింది. సుమారు1200 మంది స్కౌట్లు, గైడ్లు ప్రత్యేకరైలులో సికింద్రాబాద్ నుండి వచ్చారు. ఈ ఎక్స్‌కర్షన్‌కు రైల్వే అధికారులు తగు ఏర్పాట్లుచేశారు. డివిజనల్ సూపరింటెండెంట్ శ్రీ రథి హైదరి ఈబృందానికి కాదిగూడ రైల్వేస్టేషన్‌లో వీడ్కోలు యిచ్చారు. రైలుబండి పాడునగర్ చేరగానే స్కౌట్లు, గైడ్లకు ఘనమైన స్వాగతమీయబడింది. వీరు శిబిరానికి వచ్చి తమకు కేటాయించిన ప్రాంతాలలో గుడారాలు వేసుకొన్నారు.

జాతీయ పతాకాన్ని ఎగురవేయడంతో కార్యక్రమం ప్రారంభమైనది. ఉదయం 11 గంటలకు రాష్ట్ర చీఫ్ కమీషనర్ శ్రీ ఆర్.ఎన్. నాయక్ స్టేట్ కమీషనర్ రావు బహద్దుర్ ఎ. జె, వీరాస్వామి కడితరులతో కలసి అన్ని గుడారాలను సందర్శించి బాలభటుల్ని ప్రోత్సహించిరి. స్టేట్ గైడ్సు నిర్వాహకురాలు శ్రీ మతి వహజాద్దీన్ అహ్మద్ నాయకత్వంలో గైడ్లు, కమాండ్ మిర్జా, ఓర్పూరల నాయకత్వంలో స్కౌట్లు కొన్ని నమూనాలను పరిశుభ్రపరిచి గ్రామస్థుల పిల్లలకు స్నానాలు చేయించి, తలలు దువ్వి పాఠశుభ్రతయొక్క విలువను వారునొక్కి చెప్పిరి, పిల్లల అసిస్టెంట్ స్టేట్ కమీషనర్ శ్రీమతి డి-జే- కాటంలో 400 పిల్లల విషయమై శ్రద్ధతీసుకొన్నది, హనుమాన్ నగర్ స్కౌట్లు మరియు గైడ్లు అసోసియేషన్ అధ్యక్షుడైన జిల్లా కలక్టర్ శ్రీనివాసన్‌కూడ ఈ శిబిరాన్ని సందర్శించారు-

ఆంధ్ర రాష్ట్ర ద్వితీయ ప్రణాళిక

వివిధ శాఖాధిపతుల సమావేశంలో పరిశీలన

మద్రాసు, సెప్టెం 15

ప్లానింగ్ కమీషన్‌వారు కేటాయించిన ఆంధ్రరాష్ట్ర ద్వితీయపంచవర్ష ప్రణాళిక ఖర్చు విషయమై పరిశీలన జరపడానికి ఆంధ్రప్రభుత్వ వివిధ శాఖాధిపతులు సెప్టెంబరు 21 వ తేదీ నుండి సమావేశ మౌతారు.

అభివృద్ధి కమీషనర్ శ్రీ ఎన్.చక్రవర్తి అధ్యక్షత వహిస్తారు.

అభివృద్ధి శాఖామంత్రి శ్రీ కళా వెంకటరావుగారు నిన్న పత్రికా విలేఖరులతో ముచ్చటిస్తూ ఈ సమావేశం వివిధ ప్రణాళికలఖర్చు, వాటి ప్రాధాన్యము పరిశీలించి సూచనలు చేస్తుందన్నారు.

రాష్ట్ర ప్లానింగ్ మరియు అభివృద్ధి కౌన్సిల్ వచ్చే అక్టోబరులో సమావేశమువారి సూచనలను పరిశీలిస్తుంది అక్కడ ప్రణాళిక ప్లానింగ్‌కమీషన్‌కు పంపించ బడుతుంది.

భీమానది నీటి సరఫరా ప్రణాళిక

బొంబాయి ప్రభుత్వ ఆమోదం

షోలాపూర్, సెప్టెం 15

భీమానది నీటిసరఫరా ప్రణాళికను బొంబాయి ప్రభుత్వం అంగీకరించి ఆమోదించినది- అవసరమైన అప్పును సేకరించడానికి షోలాపూర్ మునిసిపాలిటీ అంగీకరించినది-

ఈ ప్రణాళిక గతసంవత్సరమంతా పెండింగ్‌లో ఉండబడినది- దీనికి రు- 1,84,87,000 ఖర్చవుతుంది. పూర్తయినతరువాత 5 లక్షల ప్రజలకు 200,000,000 గ్యాలన్ల నీటిని సరఫరా చేస్తుంది. ప్రభుత్వం మూడోవంతు ఖర్చును భరిస్తుంది-

గోవా పంతులమ్మ అరెస్టు

విద్యార్థులలో జాతీయ భావాన్ని ప్రేరేపిస్తున్నందుకు

బెల్గాం, సెప్టెం 15

గోవాలోని మిస్ మేరీ అనే ఒక పంతులమ్మ తనవిద్యార్థులలో జాతీయ భావాన్ని రేకెత్తించి పోర్చుగీసు వ్యతిరేక భావాన్ని కల్గించినదనే నేరంపై పోర్చుగీసు పోలీసులు ఆమెను అరెస్టు చేశారని ఆజాద్ గోమంతక కార్యాలయానికి చేరిన సమాచారంవలన తెలుస్తున్నది.

పోలీసులు ప్రశ్నించగా ఆమె తన చర్యను సమర్థించుకొని పోర్చుగీసు చట్టాలు వ్యక్తి స్వాతంత్ర్యానికి వ్యతిరేకంగా ఉన్నవని, గోవాలోని పైనికులు, అధికారులు పిరికివారనిఅన్నది. పోర్చుగీసు వ్యతిరేక ఉద్యమాన్ని ప్రారంభించడంలో పెద్దప్రమాదాన్ని లోనవుతున్నట్లు హెచ్చరిక చేసినతరువాత ఆమెను విడుదలజేశారు. పోలీసులు ఆమె చర్యల్ని కనిపెట్టి వుంచుతున్నారు-

సహకారోద్యమ అభివృద్ధి

బొంబాయి, సెప్టెం 15

1953-54 సంవత్సరపు భారతదేశ సహకారోద్యమానికి సంబంధించిన లెక్కలను రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా వ్యవసాయ్ క్రెడిట్ శాఖ యిటీవల ప్రచురించినది, భారతదేశంలోని అన్ని రాష్ట్రాలలో సహకారోద్యమ పూర్తి వివరాలను తెలియజేయడానికి ఈ లెక్కలు ఉద్దేశించబడినవి- అనేక బొమ్మలు, గ్రాఫ్ పట్టికలు కూడ యిందున్నవి'

సహకార సంఘాల సంఖ్య, సభ్యత్వం, పెట్టుబడి. అప్పులు మున్నగు వాటి వివరాలన్నిటిని ఈ నివేదిక పేర్కొన్నది-

ఒరిస్సాలో వరద బాధితులకు సైనిక ఇంజనీరింగు దళం సహాయం

న్యూఢిల్లీ, సెప్టెం 15

ఒరిస్సాలోని వరద ప్రాంతాలలో బాధితులకు సహాయంచేసే నిమిత్తం సైనిక ఇంజనీరింగు దళానికి చెందిన వారు హెలికాప్టర్లు, రక్షణ సాధనాలతోను విమానాలమీద, రైళ్ళమీదతక్కడికి చెళ్ళారు. ఈ దళానికిచెందిన 200 మంది సిబ్బంది, 91 మోటారు పడవల సహాయంతో అక్కడ పనిచేస్తున్నారు. అక్కడ ప్రత్యేక సహాయ కేంద్రాన్ని వీరు ప్రారంభించడానికి భారత ప్రభుత్వం అనుమతించింది.

అధిక వర్షాలవల్ల నష్టాలు

ముఖ్యమంత్రికి నరేంద్రజీ మెమోరాండం

హైద్రాబాద్, సెప్టెం 15

ఈ యేడాది అధిక వర్షాలవల్ల రాయచూర్, బిదర్, గుల్బర్గా, ఉస్మానాబాద్, తదితర జిల్లాల్లో అనేక పంటలు నష్టమయ్యాయనీ కక్కగానం కూడా పాడైపోయిందనీ వ్యవసాయ కార్మికులు దిక్కులేకుండా పడివున్నారనీ వారికి తనసహాయం అవసరమైనదనీ ప్రభుత్వం ముందంజ వేయాలనీ కోరుతూ శాసనసభ్యుడు వంశీకనరేంద్రజీ కాష్ట్రీ ముఖ్యమంత్రికి ఒక మెమోరాండం సమర్పించారు.

ఈ అధికవర్షాలవల్ల గ్రామప్రజలకు చాలనష్టం ఏర్పడినట్లు కొన్నిచోట్ల పశువులుకూడా నశించినట్లు ఆయన పేర్కొన్నారు.

ఈ అధికవర్షాలతో పాడైన పంటలు గలవారికి శిస్తు మాఫీచేయాలనీ యీ సీజన్‌లో జీవనోపాధి దొరుకక నలిచిపోయిన వ్యవసాయ కార్మికులకు వేరే జీవనోపాధి కల్పించాలనీ ఆయన కోరారు. గండ్లుపూడుకొని, నష్టాన్ని భర్తీచేసుకోడానికై రైతులకు తక్కావి అప్పులు ఇవ్వాలని ఆయన సూచించారు- అధికవర్షాలతో నష్టపడినప్రాంతాల ఇండ్ల యజమానులుండి ఇండ్లపన్ను వసూలుచేయరాదని మున్సిపాలిటీల నాదేశంద వలసిందేగాకూడా శ్రీ నరేంద్రజీ ముఖ్యమంత్రిని అభ్యర్థించారు.

అస్సాం ద్వితీయ ప్రణాళిక

రు. 59.39 కోట్ల కేటాయింపు

షిల్లాంగ్, సెప్టెం 15

ప్లానింగ్‌కమిషన్ అస్సాం ద్వితీయ పంచవర్ష ప్రణాళికకు తాత్కాలికంగా రు. 59.39 కోట్లను కేటాయించినదని రాష్ట్ర ప్లానింగ్ అభివృద్ధిశాఖల మంత్రి శ్రీ వైద్యానాథ్ ముఖర్జీ నేడువర్తకాభివృద్ధుల సమావేశములో పెల్లడించారు.

ఈమొత్తంలో వరదలనిరోధ కార్యక్రమాలు, నదీలోయ ప్రాజక్టులు, పరిశ్రమలపై చేసే ఖర్చు లేదని వారికై ప్లానింగ్‌కమీషన్ వేరే ఏర్పాటుచేస్తుందని అన్నారు. సిమెంటు కాగితం, రి-రోలింగ్ పరిశ్రమల్ని నెలకొల్పడానికి ప్లానింగ్‌కమీషన్ హామీ యిచ్చినదన్నారు. బ్రహ్మపుత్రపై ఒకరోడ్డు రైల్వే వంతెన నిర్మాణం ప్రారంభించ బడుతుందన్నారు. రు. 10కోట్లు వెచ్చుబడినవర్గాల సంక్షేమానికి వినియోగించబడును.

శ్రీనివాసరెడ్డి అధ్యక్షతలో

ఇబ్రహీం పట్టణం తాలూకాముఖాల గ్రామములో జాతీయకాంగ్రెసు గ్రామసంఘం ఏర్పడింది.

అగ్నేయాశియారాజ్యాలలోని భారతీయులు

వారి సమస్యలను గూర్చి శ్రీ పాటిల్ వివరణ

బొంబాయి, సెప్టెం 15

అగ్నేయాశియాలోని చిన్నచిన్న రాజ్యాలు ప్రపంచపటంతకి దెబ్బతీయగల పద్ధతులలో ఆందోళనకరమయిన విధంగా విప్లవాయనుండిన జాతీయ విధానాలను అనుసరిస్తాయని ప్రెస్‌గిల్డు ఆఫ్ ఇండియావారేర్పాటుచేసిన సమావేశంలో ప్రసంగిస్తూ ఇటీవల అగ్నేయాశియా రాజ్యాల పర్యటన సలిపి వచ్చిన బి.పి-సి.సి అధ్యక్షుడు శ్రీ ఎస్.కె. పాటిల్ అన్నారు.

ఈ విప్లవాయి విధానాల వలన పెద్దజనాభాగల చైనా, ఇండియాలు ఎక్కువ దెబ్బతింటాయనీ విదేశాలలోని భారతీయులు స్థానికులతోకలిసి వ్యవహరించవలసిరావచ్చునందునచైనా కన్న ఇండియాయే ఎక్కువ దెబ్బతినవలసిరాగలదనీ ఆయన పేర్కొన్నారు. భారతీయుల మధ్య విభేదాలు అడ్డువచ్చి ఏ దేశాలఅభివృద్ధికి తమ పూర్వీకులు తమదేశాలో ఆ దేశాలలోఉంటూ కూడా అక్కడివారితో వైవాహిక, సాంఘిక, సంబంధాలు ఉండుకోడానికి వెనుకాడుతూ ఆదేశాలలో పరాయివారుగానే ఉండిపోతున్నారని శ్రీ పాటిల్ అన్నారు.

బర్మా, కాయిలాండు, దక్షిణ వీట్నాం, మలయా, ఇండోనీషియా, సిలోన్ దేశాలలోని కొందున్నర మిలియన్ భారతీయులలో దాదాపు 95 వంతులమంది ఆ దేశస్తులతోకలిసిపోక ఇంకా తమ భారత పాస్‌పోర్టులను భద్రంగానే ఉంచుకున్నారని ఆయన తమదేనాన్. సిలోన్‌లో 40 శాతమంది భారతీయులకు సిలోన్ పౌరసత్వం ఇవ్వబడింది కాని 99 వంతులమందికి యేవో కారణాలుచెప్పి పౌరసత్వం నిరాకరింపబడుతూనేఉంది అని ఆయన అన్నారు.

(యు- పి- ఐ)

గూడ్సుబండి ప్రమాదం

నాగపూర్, సెప్టెం 15

సెంట్రల్ రైల్వే వార్ధా-బల్లార్షా సెక్షన్‌లోని చాందా-బల్లార్షా స్టేషన్ల మధ్య ఒక గూడ్సుబండిలోని రెండు బోగీలు పట్టాలుతప్పినవి. ఈ ప్రమాదము నిన్న రాత్రి 11 గంటలకు జరిగినది. అందువలన గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్ విజయనగరం, రాయపూర్‌ల మీదుగా నడుపబడుతుంది. లైను మరమ్మతు చేయబడింది.

లేఖావళి

డా॥ తబాదిలా అవసరంలేదు

ఆర్యా!

ది. 7-8-1955 నాటి గోలకొండ దినపత్రిక ఆదివారపేజీమూడవకాలంలో "డా॥ తబాదిలా అవసరము" అని శీర్షికక్రింద శ్రీ అంబాలాల్ పేటనాగపురి తదితరులుకలసి ప్రకటింపజేసిన వార్త వ్యక్తిగత కోరికలను సార్థకపరచుకొనే నిమిత్తం ప్రకటించినారు.

కోస్గి డాక్టర్ గారుగాని, కంపౌండర్ గారుగాని యింతవరకు వివ్యక్తితో గాని డబ్బుతీసుకొని వైద్యం చేసినట్లు ఎవ్వరుగూడనిరూపించలేరు. డబ్బిచ్చి తేనే రోగియొక్క చికిత్స చేయగలమనిఅనలేదు. అంబాలాల్ పేటనాగపురి కొందరు అనవసరంగా డాక్టర్ గారితో భేదాభిప్రాయాలు కలిగించుగాని యీలాటి నిందారోపణలుచేస్తూ డా॥ మరియు కంపౌండర్ గారు తబాదిలా కావలయునని ప్రయత్నించుచున్నారు. కోస్గి ప్రభుత్వ వైద్యశాల ఈ డాక్టర్ గారి నిస్వార్థసేవవల్లనే యీ నాడు ఒక ఆదర్శంగా మారిపోయినదనుటలో యేమి సందేహములేదు. ఇందులో స్థానిక కొందరి ప్రైవేటుడాక్టర్లజేయి గూడాయున్నట్లు స్పష్టపడుతున్నది. ఇంతకుపూర్వము యీ పిటిషను మొదగా గోల్కొండలని సివిల్ సర్జన్‌గారికి పంపిన వినతిపత్రము సరియైనదా లేదా యని మున్సిపల్ కమిటీకి వ్రాయగా యిది అబద్ధాలతోయున్నదని ఉత్తరము పంపిరి. అందుకు వారు విచారణకై యిక్కడికి రాలేదు. కావున దయచేసి ప్రభుత్వము యీలాటి అసత్యప్రచారాలు లెక్కచేయక యీ నిజ,నిస్వార్థ సేవజేయు శ్రీ డా॥ గారిని మరియు కంపౌండరుగారిని తబాదిలా చేయక యిక్కడనే పెట్టిన మా కోస్గి ప్రజల యెంతో మేలుజేసినవారగుదురని విశ్వసించి విన్నవించుచున్నాము.

ఇట్లు

అడివయ్య, రాచప్ప, కిష్టయ్య, రాయప్ప

కరణప్ప.

చేతి పనుల అభివృద్ధి

ఎనిమిది లక్షలకుపైగా కేంద్ర సహాయం

న్యూఢిల్లీ, సెప్టెం 15

చేతిపనుల అభివృద్ధికై భారతప్రభుత్వం ఎనిమిది లక్షలకుపైగా గ్రాంటులనూ, ఋణాలనూ మంజూరుచేసింది. ఈ మొత్తంలో చాలా భాగం మాస్కోస్టాల్ హోమ్‌లో చేతిపనుల ప్రదర్శనను నిర్వహించడానికీ, ఢిల్లీలో జరిగే భారత పారిశ్రామిక ప్రదర్శనములో పాల్గొనడానికీగాను అయ్యే ఖర్చుల నిమిత్తం అఖిలభారత చేతిపనుల బోర్డుకు యివ్వబడింది.

హైదరాబాదు, బెంగుళూరు, కలకత్తా, బొంబాయిలో ప్రాంతీయ "నమూనా తయారీ" కేంద్రాలను నెలకొల్పేందుకుగాను యీ బోర్డుకు 1,39,500రూపాయలు మంజూరుచేయబడింది.

చానల అల్లికం పరిశ్రమాభివృద్ధికి 2,050రూపాయలూ, వరంగల్ ఫ్యాక్టరీలో తివాసీ పరిశ్రమాభివృద్ధికై 60 వేల రూపాయలు హైదరాబాదు రాష్ట్రానికి అప్పుగా యివ్వబడింది.

పిల్లిగిరి, జాల్ వైగురీలవద్ద వెదురు వస్తువుల ఉత్పత్తి, శిక్షణ కేంద్రాలను స్థాపించేందుకై పశ్చిమ బెంగాలు రాష్ట్రానికి 12వేల రూపాయల ఋణం మంజూరయింది.

చిన్నరకం పరిశ్రమలకై సహాయం

చిన్నరకం పరిశ్రమల అభివృద్ధికై భారత ప్రభుత్వం బొంబాయి, విజాగు, జమ్మూ-కాశ్మీరు, రాజస్థాన్, ఢిల్లీ, మధ్యభారత్ రాష్ట్రాలకు గ్రాంటులు గానూ, అప్పులుగానూ మొత్తం 30 లక్షల రూపాయలు మంజూరుచేసింది.

శ్రీ ఎం.విశ్వేశ్వరయ్య

95 సంవత్సరాల జ్ఞానవృద్ధు

బొంబాయి, సెప్టెం 15

భారతదేశపు ఆర్థిక ప్రణాళికా రచయిత, ప్రఖ్యాత ఇంజనీర్, మైసూరు మాజీదివాన్ అగు శ్రీ మోక్షగుండం విశ్వేశ్వరయ్యగారికి నేడు 95వ సంవత్సరం వచ్చింది. గత 70 సంవత్సరాలుగా ఆయన దేశంలో ఎన్నో ప్రాజక్టులు, పరిశ్రమలు, సంస్థలకు మూలకందంగావనిచేశారు. ఆయన యీనెల 7వ తేదీన రాష్ట్రపతి బహూకరించిన భారతరత్న బిరుదాన్ని ఢిల్లీలోస్వయముగా స్వీకరించారు.

నాగార్జున సాగర్ కంట్రోలు బోర్డు

29న హైదరాబాద్‌లో సమావేశం

హైదరాబాద్, సెప్టెం 15

రు. 120 కోట్ల తో నిర్మింపబడే నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు సూచి ప్రాథమిక విషయాల పరిచేందుకై సెప్టెంబర్ 29న హైదరాబాద్‌లో నాగార్జునసాగర్ కంట్రోలుబోర్డు సమావేశాన్ని జరుపుటకు ఆంధ్ర ప్రభుత్వానికి హైదరాబాద్ ప్రభుత్వం సూచన చేసినది.

ఈ కంట్రోలుబోర్డు తొలి సమావేశం గత జూలైలో కర్నూలులో జరిగినది. డిసెంబర్‌లో ప్రధాని నెహ్రూతో ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయించుటకు నిర్ణయం జరిగినది.

(యు.పి.ఐ)

బొంబాయిలోని గోవన్లు

జాతీయ తాభానాన్ని రేకెత్తించుటకు ఉద్యమం

బొంబాయి, సెప్టెం 15

బొంబాయిలో నివసిస్తున్న 80 వేల మంది గోవన్‌లలో జాతీయ భావాన్ని రేకెత్తించుటకై వచ్చేనెలలోపల ఇటీవలికి పెద్ద ప్రచారం చేయుటకు బొంబాయిలోని గోవన్ మహిళల సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ లోరాడిసోజా పూనుకొంటున్నది.

ఈమె ప్రతి ఇంటికి వెళ్ళి గోవన్‌లు ముందుకు వచ్చి గోవా విముక్తి ఉద్యమంలో పాల్గొనాలని కోరుతున్నది.

ఈమె స్వయంగా అక్టోబర్ 3 వ తేదీన గోవాకు వెళ్ళి సత్యాగ్రహం చేయగలదు. మహాత్మా గాంధి జన్మదినం అక్టోబర్ 2 వ తేదీన బొంబాయిలోని గోవన్లసభ జరుపబడగలదు.



నేటిరాత్రి 4 వ వారం నేటిరాత్రి

ఈ చిత్రమును మీ జీవిత కాలములో మరువరు.

సంతోషి వారి

'హాహాహాహాహూహూ'

తా॥ రంజన, రాధాకృష్ణ, మీర్జాముషరఫ్,

రాయల్ హైద్రాబాదు.

నేడు 3 ఆటలు:- 3-30, 6-30, 9-30 గం॥

సిల్వర్ స్క్రీన్స్ రిలీజ్.

ఆంధ్రప్రణాళిక హెచ్చింపబడవచ్చు

ప్లానింగ్ మంత్రి శ్రీ కళా వెంకటరావుగారు విలేకరులతో

కర్నూలు, సెప్టెం 15

ఆంధ్ర ప్లానింగ్ మంత్రి శ్రీ కళా వెంకటరావుగారు విలేకరులతో మాట్లాడుతూ ప్లానింగ్ కమీషన్ కార్యక్రమంగా ఆంధ్రదేశీయ ప్రణాళిక అంచనాను రు. 125100000 లక్షల స్థిరపరచిందనీ, మరి కొన్ని అంశాలు చేర్చితే ఆ అంచనా రు. 144 కోట్లు కాగలదనీ, ప్రణాళిక 1956 మార్చి నాటికి పూర్తి గా తేలుతుందనీ తెలిపారు.

రు. 125 కోట్ల ప్రణాళికలో 56 కోట్లు ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి అభివృద్ధికి కెచ్చించబడగలదు. నందికొండ (పాజెక్టు కేటాయింపు త్వరలో తేలుతుంది. పరిశ్రమలకు పరిశోధనలు కేటాయింపు జరిగింది ప్లానింగ్ కమీషనుకు సమర్పింపబడిన ప్రథమకరగతి ప్రణాళికల్లో ఆంధ్ర ప్రణాళిక ఒకటి అని శ్రీ వెంకట్రావుగారన్నారు.

ఇప్పటికీ యీ లెక్కలు శాస్త్రీయమనీ రాష్ట్రసంపత్తి, స్థితులను బట్టి యీ పద్దులు హెచ్చించ బడవచ్చునని కూడా శ్రీ వెంకట్రావుగారు నూచించారు.

ప్రభుత్వోద్యోగులకు గానూ నిర్మించబడిన క్వార్టర్లు నీళ్ళు కారుతున్నాయని వచ్చిన ఫిర్యాదులను ఆధారపరచుకొని డిప్యూటీముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవ రెడ్డి ఆదివారంనాడు ఆ ఇర్కను తనిఖీ చేశారు.

ఆంధ్రగవర్నర్ శ్రీ సి. ఎం. త్రివేదీ భూదానోద్యమానికి ధారాళంగా విరాళమిచ్చి ఆచార్య వినోబా రాష్ట్రయాత్రను విజయవంతం చేయవలసిందని విజ్ఞప్తి చేశారు. వినోబా అక్టోబరు 1 నుండి ఆంధ్రలో పర్యటన ప్రారంభిస్తారు. (ఎ-ఎన్-ఎస్)

లావోస్ యువరాజు భారతదేశ పర్యటన

న్యూఢిల్లీ, సెప్టెం 15

లావోస్ యువరాజు హిజ్ రాయల్ హైనెస్ సవాంగ్ వాతనా, లావోస్ ప్రధాని డి. కాసోరిత్‌లు భారత దేశములో పదిరోజుల పర్యటనకై 18వ తేదీన కలకత్తాకు చేరుతున్నారు. యువరాజుతో పాటు, యువరాణి, వారి కుమార్తె భారతదేశానికి వస్తారు.

బౌద్ధమత ప్రాధాన్యంగల స్థలాలను, డెహరాడూన్, ఆగ్రా, దామోదరలోయ కార్యక్షేత్రాలు, సింధ్రీ ఎరువుల ఫ్యాక్టరీ, చిత్తరంజన్ రైలు ఇంజన్ కర్మాగారాన్ని వారు దర్శిస్తారు.

ట్యుటోరియల్ కాలేజీల సంస్థ

'గోష్ఠి' సుబ్బారావుగారికి సన్మానం

గుంటూరు, సెప్టెం 15

'గోష్ఠి విద్యాలయ' ప్రిన్సిపాల్, 'గోష్ఠి' పత్రిక సంపాదకుడు, ఆంధ్ర ట్యుటోరియల్ కళాశాలల అధ్యక్షుడు అయిన శ్రీ సుబ్బారావుగారికి 11 వ తేదీన ఇక్కడ ఆంధ్ర ట్యుటోరియల్ కళాశాలల సంస్థవారు సన్మానం జరిపారు. సన్మానపత్రము, ఒక ఫౌంటెన్ పెన్, సూరిశబ్దరువస్త్రాలు అర్పించబడినవి.

ఆంధ్ర ట్యుటోరియల్ కళాశాల సంస్థ సమావేశంకూడా ఆనాడే శ్రీ సుబ్బారావుగారి అధ్యక్షతనజరిగింది. మద్రాసు మాజీ విద్యాశాఖ మంత్రి శ్రీ ఎం. వి. కృష్ణరావుగారు సమావేశాన్ని ప్రారంభించారు. 50 మంది ప్రతినిధులు హాజరయ్యారు. కరస్పాండెన్స్ సంస్థల పద్ధతిలోనే ట్యుటోరియల్ కాలేజీలకుకూడా ప్రభుత్వం గుర్తింపు కలదని యీ సమావేశంలో కోరబడింది. ప్రయివేటు అభ్యర్థులు యూనివర్సిటీ పరీక్షలకు హాజరయ్యే అవకాశాలను యిక పైకూడా కొనసాగించాలనికూడా కోరుతూ తీర్మానించబడింది.

(ఎ.ఎన్-ఎస్)

పాక్ రాజ్యాంగ పరిషత్తులో రభస

కరాచీ, సెప్టెం 15

నిన్న పాక్ రాజ్యాంగ పరిషత్తులో ఒకేయూనిట్ బిల్లుపై చర్చ నందర్భాన ఒక అవామీలీగ్ సభ్యుడు స్పీకర్ పక్ష పాతం వహిస్తున్నట్లు ఆరోపించి వాకౌట్ జరిపినందున అసభ్యుడు తిరిగివచ్చి తుమూవణ కోరేవరకు కార్యక్రమం నిలిపివేయబడి పెద్దరభస జరిగింది.

మొన్న ఖుహ్రో అసభ్యుడు ప్రతిపక్ష నాయకుడు సుహ్రవర్దీనిగూర్చి 5 గంటలసేపు విమర్శిస్తూ ప్రసంగించాడు. బెంగాల్ క్షామానికి ఆ తనే కారణమని పాతపురాణమంతా ఆతడు త్రిప్పాడు.

దానికి సుహ్రవర్దీ వ్యక్తిగతవిమర్శ కావున తాను సమాధానమిస్తాననినన్ను ప్రయత్నించాడు. కాని స్పీకర్ దీర్ఘోపన్యాసం మాత్రం వద్దనిరాదన్నాడు. దానిపై సుహ్రవర్దీ పక్షపాతంస్పీకర్‌కు అరోపించి వెళ్ళిపోయాడు. తిరిగి ఆతడువచ్చి తనరిమార్కులు ఉపసంహరించుకొనేవరకు సభా కార్యక్రమం ఆగిపోయింది.

కార్మికులలో గరిష్ఠ, కనిష్ఠ వేతనాలు

బొంబాయి, మైసూరులలోగల వైనం

న్యూఢిల్లీ, సెప్టెం 15

1953 లో భారతప్రభుత్వ కార్మిక బ్యూరో జరిపిన సర్వేప్రకారం దేశం మొత్తంలో బొంబాయి ఉన్న 'టెక్స్‌టైల్' కార్మికుడు ఎక్కువ వేతనాన్ని పొందుతున్నట్లు రు. 93-7-0 లు పొందుతూ తరువాత తేలింది. తక్కువవేతనం మైసూరు రాష్ట్రంలోని ఒక కర్మాగారములోని కార్మికునికి చెందుతున్నట్లు రు. 19-8-0 వస్తుంది.

1953 లో 13,327 గురు కార్మికులను నియమించిన 51 కర్మాగారాలకు 43 కు పంపించిన ప్రశ్నావళికి 24 యూనిట్లనుండి వచ్చిన సమాధానాలు ఆధారంగా బ్యూరో ఈ లెక్కల్ని తయారు చేసింది. సమాధానాలిచ్చిన కర్మాగారాలలోని కార్మికుల సంఖ్య 11,607.

ఈ 24 యూనిట్లలో 11 యూనిట్లలో వార్షిక బోనసు ఇవ్వబడింది. చాల యూనిట్లలో బోనసు కనీసం ఒక నెల జీతానికి 48 కంటే ఎక్కువ అని జరుగుచున్నది. 5 యూనిట్లలో రాత్రిపిప్పు పనివారలకు ప్రత్యేక అలవెన్సులు, నడుపాయాలు చేయబడుతున్నవి.

[యు. పి. ఐ]

ఇండియాకు అమెరికా బోటుల బహూకరణ

బొంబాయి, సెప్టెం 15

అమెరికా సహాయ కార్యక్రమం క్రింద ఇండియాకు అమెరికా ప్రభుత్వం బహూకరించిన రెండు పెద్దదేవల బోటులు నేడిక్కడకు చేరినవి.

ఇవి నార్వే నౌకాశ్రయాలలో నిర్మించబడినవి. ప్రతిబోటు 17000 ఖరీదుచేస్తుంది. 57 అడుగుల పొడవు కలిగివుంది. 50 టన్నుల బరువును మోస్తుంది.

ఇందులో ఒకబోటు బొంబాయిలోను, రెండో దానిని మద్రాసులోను వినియోగిస్తారు.

ఈ రెండుగాక జి. సి. ఎం. జహాజులో నిర్మించిన 14 ట్రాలర్లను ఇండియాకు పంపిస్తుంది. ఇందు పదు త్వరలో ఇండియాకువస్తాయి.

భారత పరిశ్రమల ప్రదర్శనం

ప్రధాని నెహ్రూచే స్థల పరిశీలన

న్యూఢిల్లీ, సెప్టెం 15

ప్రధాని నెహ్రూ ఉపరాష్ట్రపతి డా॥ సర్వేపల్లి రాధాకృష్ణతోకలసి నేడు మథురారోడ్‌పైగల భారత పరిశ్రమల సంత ఏర్పాటుచేసే స్థలాన్ని పరిశీలించారు.

ఆ ప్రదేశంలో చేయబడుతున్న ఏర్పాట్లు అభివృద్ధి ఆనవాళ్లలో పొల్గొనే దేశాల సంఖ్యలను ప్రధాని సంతృప్తిని ప్రకటించారు.

శ్రీ నెహ్రూ పండు కేంద్ర విద్యాశాఖకు చెందిన శ్రీ హుమయూన్ కబీర్ అష్ఫాకి హుసేన్‌లుకూడ గలరు. యీ సంతకు ఏర్పాటుచేస్తున్న భారత వాణిజ్యమండలి కార్యదర్శి శ్రీ జి.ఎల్. భన్సాలి ఎం-పి వారికి వివిధ విభాగాలు చూపారు.

పడవప్రమాదం

బోర్నియో, సెప్టెం 15

ఎర్రాతాలూకాలో నదితో గ్రామం వద్ద సుఖీ-భాది నదిలో 23 ప్రయాణీకులతో వెళ్ళుతున్న ఒకబోటు మునిగిపోయింది. ఇప్పటికి ఒకశవంమాత్రమే బయల్పడింది. 16 గురు రక్షింపబడినారు.

సంయుక్త మహారాష్ట్ర మేర్పడాలి

హయిద్రాబాదు, సెప్టెం 15

రాష్ట్ర కాంగ్రెస్ అండ్ వర్కర్స్ పార్టీ కార్యవర్గం శ్రీ భుజంగరావు (ఎం.ఎల్.ఏ) అధ్యక్షతన సమావేశమై రాష్ట్రాల పునర్నిర్మాణకమీషన్ సిఫార్సులనుగూర్చినవార్తలపై ఆందోళనను వెల్లడిస్తూ బొంబాయిరాజధానిగా సంయుక్త మహారాష్ట్రం ఏర్పడాలని తీర్మానించింది.

మరాఠ్వాడాను విభజించడాన్ని వీరు వ్యతిరేకిస్తున్నారు.

రేడియో

హైదరాబాద్

411.0 మీటర్లు (730 కిలోసై)

శనివారం, సెప్టెంబర్ 17

ఉ॥ 6-50 *సుప్రభాత్ (భ), 6-55 కార్యక్రమ వివరణ 7-00 శ్రీ. బా, 7-15 శ్రీ.ఆర్. చెల్లంచక్రవర్తి, 7-45 అబ్దుల్‌హమీద్‌ఖాన్: ఘజల్, 8.00 ఆం.వా, 8-15 హిం. బా, 8-30 క్యాబా బిల్‌గ్రామీ: గీత్, 8-45 మహమూద్ బేగ్: ఠుమ్రీ-భజన్, 9-00 *వ్రసారనముప్తి-

మ॥ *12-30 రాగ్దారీ (రికా), 12-50 మ.వా, 1-00 శ్రీ.ఆర్.చెల్లంచక్రవర్తి 1-30 ఎస్. కేశ: వీణ వు (రికా) 1-50 శ్రీ.వా, 2-00 *వ్రసారనముప్తి

సా॥ 5-30 *గీతాంజలి: ఎం. శ్రీరామమూర్తి, 5-45 మహారాజపురంవిశ్వనాథ అయ్యర్ (రికా), 6-00 కన్నడ కార్యక్రమం, 6-30 జానపద గీతాలు (రికా), 6-40 స్థానిక ప్రకటనలు, 6-45 గ్రామఫోను జానపద గీతాలు: ఎమ్. శ్రీరామమూర్తి, 7-00 శ్రీ.వా, 7 15 గ్రామఫోను సంగీతవృద్ధి సంస్థలుగా పంచాయితీలు ప్రసంగం, వ్యవసాయదారులకు లేఖ వార్తలు, అభిప్రాయాలు, 7-45 క.వా, 8-00 ఆంగ్ల ప్రసంగము: సయ్యిద్ అహ్మద్, 8-15 హరీంద్రనాథ భట్టోపాధ్యాయ ఆంగ్లప్రసంగం(ఎ.ఐ), 8-30 అబ్దుల్‌హమీద్ ఖాన్: ఘజల్, 8-45 క్యాబాబిల్లామీ: ఘజల్, 9-00 ఆం.వా 9-15 ఉ.వా, 9-30 అఖిల భారతసంగీత కార్యక్రమము శాస్త్రీయ సంగీతము (ఢిల్లీనుండి రికా) ఉస్తాద్ అయ్యర్ 11 00 ప్రసారనముప్తి.-

కళాశాలల తెలుగు సారస్వత సమితుల కార్యకర్తల అభినందన సభ

హయిద్రాబాద్, సెప్టెం 15

ఉభయనగరాల్లోని కళాశాలల తెలుగుసారస్వత సమితులకు ఎన్నికైన కార్యకర్తల అభినందన సభ 13 వ తేదీన ఆంధ్రసారస్వతపరిషత్తు కార్యాలయంలో జరిగింది. కరిపత్తు అధ్యక్షులు ఎన్. నరోత్తమరెడ్డి, కార్యదర్శి పులిగాల హనుమంతరావుగార్లు నూతన తెలుగుసారస్వత సమితుల కార్యకర్తలను అభినందిస్తూ ప్రసంగించారు. శ్రీ జి. లక్ష్మారెడ్డి మట్లాడుతూ పరిషత్తు కార్యక్రమాలకు చేయూత నివ్వాలని దిగా కోరారు.

విద్యార్థుల సెలవుల్లో పరిషత్తు కార్యక్రమాలను తమతమ జిల్లాల్లో కొనసాగించడానికి ఉత్సాహాన్ని వెల్లడించారు.

వాడేళ్ళవ్యాపారరాయ

గుబ్బా బుచ్చయ్యగారి వెంకటేశం కమీషన్ ఏజంటు (కల్దారు రేట్లు)

హయిద్రాబాద్ 15-9-55

120 రేట్ల జల్లా ఒక్కంటికి

జొన్నబియ్యం	37-8-0 40-0-0
సెంబల్లు	40-8-0 42-0-0
సాంబల్లు	45-0-0 50-0-0
మూకలు	25-0-0 30-0-0
గొట్టెబియ్యం	32-0-0 33-8-0
కందులు పెద్దవి	34-4-0 36-10-0
కందులు చిన్నవి	29 8-0 30-8-0
పెసలు	36-0-0 39-0 0
లంకలు	25 0-0 26-8-0
సెనగలు	25 0-0 29-8-0
చెల్లం	23-0-0 33-0-0
తెల్లజొన్నలు	22-0-0 25-0-0
మిరప కాయలు	90-0-0 115-0-0
పసుపు	180-0-0 215-0-0
పెసుళ్ళు	26-9-0 27-0-0
ఉల్లిగడ్డ కొత్తది	7-0-0 12-0-0
ఉల్లిగడ్డ పాతది	20-0-0 22-0-0
చింతపండు	22-0-0 30-0-0
కుసుములు	27-4-0 27-8-0
తెల్లనువ్వులు	65-0-0 75-0-0
ఇలాతిసలు అచిన్నది (నం॥1కి)	36-8-0
బోధనశక్కరి (నం॥ 1 కి)	88-4-0
ఆముదాలు	33-12-0
పెద్దకందిపప్పు	46 0-0
చిన్న కందిపప్పు	43-0-0 44-0-0
శనగపప్పు	33-0-0 38-0 0
పెసరపప్పు	45-0-0 47-0-0
మినుపప్పు	56-0-0 57-0-0
ఆంకపిండి	37-0-0

16 రేట్ల మణుగు

ధనియాలు	10-0-0 11-8-0
కోడు	5-0-0 6-0-0

12 రేట్ల మణుగు

అల్లం	3-8-0 4-0-0
యెల్లిగడ్డ	2-8-0 4-0-0
పచ్చకూనె	10-0-0 10-2-0

40 రేట్ల మణుగు

నెయ్యి	95-0-0 115-0-0

ఈ ప్రకారము ఈ రోజు అయిన ధరలు వ్రాయించినాము గిట్టినవరుకులు వంపవచ్చును తెప్పించుకోవచ్చును

వెండి బంగారు ధరలు

సముద్రాల రాఘవులు గారి చంద్రయ్య దుకాణం సిద్దంబర్ బజారు- హైద, టెలిఫోన్ నెం. 4890

హైదరాబాద్, సెప్టెంబర్ 14

బంగారము- (మూన) 1తులా॥	94-10-0
అశోక చీఫ్	95-0-0
నవరసు-	61-8-0
వెండి- 100 తులాకు	164-0-0
చిల్లర 1 తులా॥	1-10-0

బొగ్గు ఉత్పత్తి

హయిద్రాబాద్, సెప్టెంబర్ 15

తాండూరు కొలరీలలో ఆగస్టునెలయందు 47003 టన్నులబొగ్గు ఉత్పత్తి జరిగింది. ఇంక బొగ్గుఉత్పత్తి మునుపెన్నడూ లేదు.

సింగరేణి బొగ్గుగనులలో తాండూరు గనులు ఒకభాగం. ప్రతి రోజూ సింగరేణి కొలరీలనుండి 15 లక్షల టన్నుల బొగ్గుఉత్పత్తి అవుతున్నది.

ప్రకటన

ది/ 15-9-55

భువనగిరి తాలూకా వ్యవసాయ సహకార సంఘము లిమిటెడ్ యొక్క సమస్త వాటాదార్లకు తెలియపరచడమేమనగా ది-2-10-55 ఆదివారము దినము 12 గం॥లకు భారత టాకీసులో 1955 సం॥మునకు సంబంధించిన మహాసభ జరుపబడుచున్నది. కావున తామెల్లరు పాల్గొనగలరని ఆశించుచున్నాము.

చర్చనీయాంశములు

(1) 1955 సం॥ వ్యవహారముల నివేదిక (2) 6 గురు కార్యవర్గ సభ్యుల యెన్నిక (3) సహాయ కార్యదర్శిగారి యెన్నిక (4) 1956 సం॥ బడ్జెటు మంజూరిచేయుట (5) సీటింగ్ ఫీసు, కార్యదర్శుల గౌరవ వేతనం నిర్ణయించుట, [6] నియమావళిలో 52-53 సూత్రముల సవరణ. [7] అధ్యక్షులువారి అనుమతిపై యితర అంశములు.

ఇట్లు

కార్యవర్గమువారి పక్షమున

యస్. చన్నయ్య

కార్యదర్శి.

నేడే విడుదల.

ప్యారమౌంట్ టాకీస్, సికింద్రాబాద.

మనోహర పిక్చర్స్ వారి

మనోహర

(తెలుగు)

తారాగణం:- శివాజీగణేశన్, సదాశివరావు, కన్నాంబ, గిరిజ, టి. ఆర్. రాజకుమారి, వగైరా.

ఈ రోజు 3 ఆటలు: 2-30, 6-0 సా॥ 9-0 సా॥

పూర్ణ రిలీజ్.

7 వ మహత్తర వారం

పండితులమీదవచ్చిన తెలుగు చిత్రముల లోకల్ల చాల గొప్పది.

సాధనా వారి

'సంతానం' తెలుగు

తారలు:- సావిత్రి, నాగేశ్వరరావు, యస్.వి. రంగారావు, రేలంగి, శ్రీరంజని, చలం, అమర్‌నాథ్.

సాగర్ రాజేశ్వర్ రాజరాజేశ్వరి

హైద్రాబాద్. సికింద్రాబాద్. వరంగల్.

ఆటల సమయములు: 3-0, 6-0, 9-30 గం॥

(Cima.) ఆలిండియా ఫిల్మ్ కార్పొరేషన్ రిలీజ్:

నేడే సా॥ 3-30 గం॥ గొప్పవిడుదల

కలకత్తా- ఢిల్లీ- బొంబాయి- పోలవూర్లలో రికార్డుబ్రేక్ చేసినది.

భాగ్యోదయ పిక్చర్స్ వారి

"నవరాత్రి"

తా॥ నిరుపరాయ్, సవ్రి, నిరంజన్, లలితపవార్, మనహర్ దేశాయ్.

ప్యాలెస్ కమల్ మనోహర్

హయిద్రాబాదు. హయిద్రాబాదు. సికింద్రాబాదు.

Trupix. మోతి పిక్చర్స్, 148 కింగ్స్‌వే, సికింద్రాబాదు రిలీజ్.

8 వ మహత్తర వారము

ఫిలిమ్‌స్థాన్ ఎల్లప్పుడు చలనచిత్ర వినోదములలో ముందంగవేయుచున్నారు. చరిత్రలలో "అనార్కలి" పౌరాణికములలో "నాస్తిక్" విద్యాభ్యాసములలో "జాగృతి" నిర్మించిన ప్రఖ్యాతనిర్మాతకులు.

ఫిలిమ్‌స్థాన్ వారి

"ముసీంజీ"

తా॥ సలినిజయవంత్, దేవానంద్, నిరుపరాయ్, ప్రాణ్.

దర్శకత్వము:- సుబోధ్ ముఖర్జి.

సంగీతము:- యస్. డి. బర్మన్.

అశోక్ పుష్పీబావులి, హైద్రాబాద్.

[Trupix.] నేడు 3 ఆటలు. 3-30, 6-30, 9-30 గం॥

గ్రామ వార్తలు

80 గంటల సైకిల్ ప్రయాణం

నల్లగొండ సెప్టెం 12

ప్రవంచపోటీలో తెలంగాణము నుండి పాల్గొనుచున్న జి-ఎస్-జ్ఞానం గారు ఇక్కడ 80 గంటల సైకిల్ ప్రయాణమును ముగించినారు. వీరి స్వగ్రామం పెద్దూరుజిల్లా వయస్సు 16 సం॥లు వీరు శనివారం (9-9-55) ఉదయం 11 గంటలకు మిషన్ స్కూల్ గ్రౌండ్‌లో సైకిల్ ఎక్కినారు. ఆనాడు వర్షము ఎక్కువగా కురియుటవలన ఆగ్రౌండు బురదగాఅయినది. అందువలన అక్కడినుండి హైస్కూలు గ్రౌండులోనికి తమ తమ కాము మార్చినారు. ఆదివారం సాయంత్రం (11-9-55) 7 గంటలకు సైకిల్ పైనుండి పురప్రముఖులమందు దిగినారు. వీరు సైకిలుపై నుండి రూపాయనోటు, అర్ధరూపాయి, పావులా మొదలగునవి అందుకున్నారు. సైకిలుపైనుండి దుస్తులు మార్చుకొనుట, సైకిలుపైననే స్నానము చేయుట, క్షౌరము చేసుకొనుట మొదలగునవి చూపించిరి. ఈవింతలను చూచుటకు పురజనులు తండోపతండాలుగా వచ్చిరి.

బీబీనగర్‌లో వయోజన గ్రంథాలయం

బీబీనగరం, సెప్టెం 10

భువనగిరి తాలూకా బీబీనగరం ప్రభుత్వ ప్రాథమిక కేంద్రపాఠశాలలో వయోజన గ్రంథాలయమునకు శ్రీ సాదుల రాజయ్యగారినే (స్థానికఆర్వింకరైనుమిల్లు మేనేజరు) ప్రారంభోత్సవం చేయించబడెను. గ్రంథాలయమునకై 200 పుస్తకములు సూతనముగా పురప్రముఖులు ఉపాధ్యాయులు విద్యార్థులనుండి సేకరించబడినవి.

గుమాస్తా సంఘ సమావేశం

కొప్పల్, సెప్టెం 15

శ్రీ కోట్రుప్ప అధ్యక్షతన మహేశ్వర దేవాలయంలో గుమాస్తాసంఘ సమావేశం 12 వ తేదీన జరిగింది. కార్యకర్తలుగా ఎన్నికైన వారు: కోట్రుప్ప (అధ్యక్షుడు), కె. హల్లిసుమి (కార్యదర్శి), ఎస్. శివరుద్రప్ప (సంయుక్త కార్యదర్శి), ఎం. గాదెప్ప (కోశాధికారి), కొప్పల్‌కు లేబర్ ఇన్స్పెక్టర్‌ను ఏర్పాటు చేయాలని కోరుతూ తీర్మానించబడింది. కొప్పల్ వర్తకులు అటెండెన్స్ రిజిస్టర్ ఏర్పాటు చేసి, పనగంటలను నిర్ధారించి, సెలవు లివ్వాలని ఇతర నిబంధనలు అమలపరిచాలని కోరారు.

వినోబా జయంతి

కొప్పల్, సెప్టెం 15

కొప్పల్ తాలూకా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యాన సెప్టెంబర్ 11న వినోబాజీ జయంతి ఘనంగా జరుపబడింది. కార్యాలయావరణము తోరణాలు, పుష్పాలతో అలంకరించబడింది- టి-సి-సి- అధ్యక్షుడు శ్రీశంకరగౌడ అలవంది మున్నగువారుదయానభూదానాన్ని సేకరించారు- సాయంత్రము శ్రీశంకరగౌడ అధ్యక్షతన సమావేశము జరుపబడింది- శ్రీయుతులు జనార్దనరావు, హోసికెరి లు వినోభా జయంతి ప్రాధాన్యాన్నిగూర్చి వివరించారు- టి-సి-సి- కార్యదర్శి శ్రీ డి-అప్పయ్య వందనసమర్పణముతో సభ ముగిసింది-

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు	సెప్టెం 15
ప్రారంభం	33,22
ముగింపు	32,85

కావలెను

ధారాళంగా తెలుగు, హిందీ, ఉరుదు తెలిసి వర్యటించే సేల్స్‌మన్, లీవర్ బ్రదర్స్ కు కావలెను- మహిష్మతి, కన్నడ భాషలు తెలిసియుండుట మేలు. కనీస విద్యాఅర్హతలు: మెట్రిక్యులేషన్ లేక సీనియర్ కేంబ్రిడ్జి ప్యాసై యుండవలెను. వయస్సు 25 సంవత్సరములకు మించగూడదు. దరఖాస్తుదారు అవివాహితుడుగా నుండవలెను. తక్షణం, పోస్టు బాక్సు నం. 476, బొంబాయికి, దరఖాస్తును పంపుడు.

స్థానికవార్తలు

నగర సివిల్ కోర్టు బార్ అసోసియేషన్‌కు ఎన్నికైన కార్యకర్తలు వీరు: రామానర్సుడు ప్రసాద్ [అధ్యక్షుడు], సత్యనారాయణరావు [ఉపాధ్యక్షుడు], రషీద్ సిద్దిఖలస్కేన్ [కార్యదర్శి], పి. వి. కె. సుందరరాజ్ [సహాయకార్యదర్శి], అబ్దుల్ వహీద్ ఉల్లాసి, అబ్దుల్ ఖాదర్ ఖురేషి, భరణీకరసంఘం, ముస్తాఫాయార్ ఖాన్, మహబూద్దీన్ అహ్మద్ ఖాన్, గోపాల్ పి. జోషి, ఎం. ఎల్. రామకిషన్‌రావు నర్సింగప్రసాద్ జైస్వాల్, శివశంకర్ (సభ్యులు).

శ్రీ జి. ఆర్. బెహారే బూనా [పూనా] శుక్రవారం రాత్రి 9-30 లకు ఆలిండియా రేడియో హైద్రాబాద్ కేంద్రమునుండి హిందూస్థానీ క్లాసికల్‌గాత్ర సంగీతాన్నిప్రసారం చేస్తారు. ఆయనే ఆదివారం ఉదయం 8-30 నుండి 9-30 వరకు మధ్యాహ్నం 1 నుండి 1-30 వరకు, సాయంత్రం 5-30 నుండి 6 వరకు కూడా పాడ్తారు.

కూరగాయలు, పండ్ల ప్రదర్శనాలు, పుష్పప్రదర్శనము ఎగ్జిబిషన్ గ్రౌండ్సులో 17, 18 తేదీల్లో జరుగును. దీన్ని 17 వ తేదీ సాయంత్రం 4-30 లకు వ్యవసాయ మంత్రి డా॥ చెన్నారెడ్డి ప్రారంభిస్తారు. 18 వ తేదీ ఉదయం 9 నుండి 12 వరకు ప్రదర్శనం స్త్రీలకు మాత్రమే, సాయంత్రం 2 నుండి 8 వరకు ఎల్లరూ చూడవచ్చును.

హైద్రాబాద్ సేటాటీచర్స్ యూనియన్ నగరశాఖ ఎన్నికలు యీ నెల 25న కాక అక్టోబరు 8 న జరుగునవి. నామినేషన్ కాగితాలు పంపే ఆఖరు తేదీ అక్టోబరు 1.

ఉస్మానియా విశ్వవిద్యాలయ టీచర్స్ అసోసియేషన్ సర్వసభ్యసమావేశం 17 వ తేదీ సాయంత్రం 6 గంటలకు మహిళా కళాశాల దర్బారు హాలులో జరుగును.

నిజాం కళాశాల సైన్సు అసోసియేషన్‌కు ఉస్మానియా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సిలర్ శ్రీ కాళాప్రసాద్ పా॥ ఎస్. జి. సుబ్బారావు గారు ప్రారంభోత్సవం చేశారు. అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ కె. రామారెడ్డి అధ్యక్షత వహించారు.

జాతీయ కిసాన్ కాంగ్రెస్ రాయబారవర్గం శ్రీ జి. అచ్యుత్ (అధ్యక్షులు) నాయకత్వాన డిప్యూటీ హోంమంత్రిని కలిసి హైద్రాబాద్, నల్గొండ, మహబూబ్‌నగర్‌లలో పోలీసుల దౌర్జన్యాలను గూర్చి ఫిర్యాదు చేసింది.

తెలంగాణా ప్రాంతంలో భూదాన పద యాత్రలు

భూదానఉద్యమంలో నూతన సంచలనం

హైద్రాబాద్, సెప్టెం 14

9వ ఆగస్టుతుంది హైద్రాబాదు జిల్లాలో నెంగోలువరకు పదయాత్రలు జరిగింది. స్థానిక కాంగ్రెసు వాదులు శ్రీ భోజరెడ్డి, వి. రామచంద్రారెడ్డి మొదలగువారు ఇందులో పాల్గొనిరి. శ్రీ బాల్బుండ్, శ్రీనివాసరావుగారు శ్రీ లోకేశ్వరనాథ్ తీర్థయాత్రకు 8వ సెప్టెంబరువరకు ముగించిరి. తీర్థయాత్రలో 1 కెయ్యి ఎకరములభూమి 200 మంది దాతలచే ఇవ్వబడింది. ఇదిగాక నంపత్తి దానపత్రములు లభించినవి.

నాగర్‌కర్నూల్

4 వ సెప్టెంబరునుండి నాగర్‌కర్నూలులో శ్రీ జి.వి. సుబ్బారావు పదయాత్ర ప్రారంభించిరి. ఈయాత్ర 11వ సెప్టెంబరువరకు జరిగింది. దీనిలో 75 ఎకరాల భూమి, 6 ఎకరాల తరి, భూమి లభించినది. సంపత్తిదాన పత్రములుకూడా లభించినవి.

మక్తల్

మక్తల్ తాలూకాలో శ్రీ ఖంజేశరసింహారెడ్డి, శ్రీ ఉత్తం వెంకయ్యగారలచే మూడు దినముల పదయాత్ర జరిగినది. 20 ఎకరముల భూమిలభించినది.

సిరిసిల్ల

కరీంనగరజిల్లా సిరిసిల్ల తాలూకాలో శ్రీ హనుమంతరావు, వి. వెంకటరామారావుగారలచే కాలినడక యాత్ర జరుపబడినది. 120 ఎకరముల భూమి సంపాదింపబడినది.

వర్గి

మహబూబ్‌నగరంజిల్లా వర్గితాలూకాలో 4 సెప్టెంబరునుండి 11 సెప్టెంబరు వరకు భూదాన పదయాత్ర జరుపబడినది. కొండవల్లి, కుల్తానవల్లి, రంగంపల్లి మొదలగు గ్రామాలలోయాత్రలు జరిగినవి. శ్రీయుతులు జగన్నాథరెడ్డి అనంతరెడ్డి, సిద్ధాంతి వెంకటాచారి, మహీపతిరావు నర్సింహారావు, లక్ష్మీకాంతరావు గారలు పాల్గొనిరి. 36 మంది దాతలచే 68 ఎకరాల 15 గుంటల భూమి లభించినది. ఇదే ప్రకారం శేషంలను వరకు పదయాత్రలు చేయవలెనని కార్యకర్తలు నిర్ణయించుకున్నారు.

కొల్హాపురం

మహబూబ్‌నగర్ జిల్లా కొల్హాపురము తాలూకాలో శ్రీయుతులు సంకటూరి రఘువీరరావు, శ్రీ సుబ్రహ్మణ్యం నాయుడు, శ్రీ యోగానంద సరస్వతి, శ్రీ బాబూరావు, శ్రీ బాలకృష్ణయ్య వగైరాలు పాల్గొన్నారు. పెల్లూరు, పడకళ్ళ, అంకిరేవుపల్లి, నరసింహాపురం, జినమెట్ల, కొండ్రావుపల్లి మొదలగు గ్రామాలలో యాత్ర జరిగింది. ఈ యాత్రి సందర్భములో 50 ఎకరాల ఖుష్కి, 6 ఎకరాల తరి భూమి మరియు 12 సంపత్తి దాన పత్రములు లభించినవి.

భూదాన యజ్ఞజన్మస్థానమగుపోచంపల్లినుండి ఒక పదయాత్ర 11 వ సెప్టెంబరునుంచి 20వ సెప్టెంబరువరకు నడపబడుచున్నది. మొదటి రెండు రోజులలోనే 90 ఎకరాల భూమి లభించింది. జిల్లానమితి కన్వీనర్ శ్రీ మాణిక్యరావుగారు, సర్వేలు సర్వోదయాశ్రమ నిర్వాహకులు శ్రీ బుద్ధి నారాయణరెడ్డి మొదలగువారు ఇందులో పాల్గొంటున్నారు.

20 సెప్టెంబరునుంచి రెండవ అక్టోబరువరకు మహబూబ్‌నగర్ జిల్లా కొల్లాపూర్ తాలూకాలో శ్రీయుతులు సంకటూరి రఘువీరరావు, శ్రీ సుబ్రహ్మణ్యం నాయుడు, శ్రీ యోగానంద సరస్వతి, శ్రీ సీతారామశాస్త్రి మొదలగువారు గాంధీజీ జన్మదినం 2 అక్టోబర్ వరకు పదయాత్ర జరుపనిశ్చయించినారు- 2 అక్టోబరునుంచి హైద్రాబాదు జిల్లాలో ఒక నెలవరకు రెండవ పదయాత్ర జరుపుటకు సంకల్పించబడింది- ఈరీతిగా ఆచార్య వినోబాజీ వచ్చేవరకు పదయాత్రలు అఖండముగా నడుపుటకు కార్యకర్తలు పూనుకొంటున్నారు.

శరణార్థులకు సౌకర్యాలు

లోకసభలో మంత్రి శ్రీ మెహర్‌చంద్ ఖన్నా వివరణ

న్యూఢిల్లీ, సెప్టెం 15

రు. 10 వేలపైబడి విలువగల కాందిశీకుల ఆస్తులను, ప్రభుత్వంచే నిర్మించబడిన ఆస్తులను వేలంచేయజాలకే ప్రభుత్వంనిశ్చయించినదని లోకసభలో పునరావాసబిల్లుపై చర్చకు సమాధానమిస్తూ మంత్రి శ్రీ మెహర్‌చంద్ ఖన్నా తెలిపారు. దేశంలోఎవరైనా యీఆస్తుల్నికొనవచ్చు. వీటిని వేలంచేసేటపుడు రిజర్వుధర నిర్ధారించిప్రస్తుతంవాటిని వినియోగించుకుంటున్న వారికేఅమ్మాలన్న నియమం నూతనము అయిన ఆమోదించలేదు.

ఇప్పటికేవేలం ఆస్తివిలువ రు 5 వేలకుండి 10 వేలక ప్రభుత్వంకొందరంచ్యారా నష్టపరిహారానికి వచ్చే ధనం తగ్గినదనీ ఇంకాదాన్ని తగ్గించాలనుని మెహర్‌చంద్ ఖన్నా తెలిపారు. పునరావాసశాఖ కాందిశీకులకు గ్రాంటుగాఇచ్చిన 85 లక్షల రూపాయలను తిరిగి వారినుండి విమాత్రం వసూలుచేయరనికూడా ఆయనఅన్నారు- కాందిశీకుల క్లెయిములలో యీ గ్రాంటును జరుచేసుకోడంకూడా జరుగదని ఆయన వక్కాణించారు-

గత నాలుగయిదేళ్లలో పంజాబీ కాందిశీకులకు 100 కోట్లకిలువగల 24 లక్షల ఎకరాలు పంజాబ్, పెప్సుల్లో పంచబడినట్లాయన నిన్న లోకసభలో అన్నారు- కొన్నిచోట్ల 10 ఎకరాలు ఇవ్వవలసి ఉంటే 13 ఎకరాలు ఇచ్చిన కేసులుఉన్నాయి- కాని అక్రమములను వారు సాగుకుతెచ్చి కష్టపడినతర్వాత అదనపుభూమిఉపోడలాగుకోడం జాగుండదని ప్రభుత్వం అభిప్రాయ పడుతున్నట్లాయన తెలిపారు-

ప్రస్తుతం కాందిశీకులకు ఇవ్వబడిన భూములు విపాంతంలోనైనా వాటినుండి వారిని వెడలనడిచేందుకు వీలులేకుండా ప్రభుత్వం దర్యాప్తుతీసుకుంటుందని శ్రీ ఖన్నా అన్నారు- పంజాబీ కాందిశీకులకు కొందరకు రాజస్థాన్‌లో భూములు లభించాయి- అటువంటివారికి తిరిగి పంజాబ్‌లో లభించవుఅని ఆయన స్పష్టపరిచారు-

కాందిశీకులకు విద్యాసౌకర్యాలకై ఇప్పటికి ఇవ్వబడిన రు 35 కోట్ల రూపాయలను వారు తిరిగిచెల్లించవలసినదే ఉంటుందని శ్రీ ఖన్నా పేర్కొన్నారు- వారికైణాములను యీఅప్పులు ఇవుకట్టబడ్డాయి- అప్పులకిఇచ్చిన అప్పు ఎక్కువఉన్నట్లయితే ఆఅప్పు మాత్రం రద్దుపరచబడుతుందని శ్రీ ఖన్నా తెలిపారు.

కాందిశీకుల్లో వివిధరకాలవారికై ప్రభుత్వం ప్రస్తుతం పీటా కోటియా పాయలఖర్చుతో 40 వేల శరణార్థుల గృహాలను నడుపు తున్నట్లాయన చెప్పారు.

శిశుహత్య

హైద్రాబాద్, సెప్టెం 15

నేడు సీతారాంబాగ్ సమీపనగల కోడుపకుంటలో ఎవరో పసికందును పిపికి పారవేసి వెళ్ళిపోయినారు. ఉదయంతుండి అనేకమంది ప్రజలు అచ్చట నమకూడి చూస్తున్నారు- శిశువుచనిపోయిఉంది.

జాతీయ కిసాన్ కాంగ్రెస్ కమిటీ

ముంకల్, సెప్టెం 15

ఇబ్రహీంపట్నం తాలూకా ముంకల్ గ్రామంలో జాతీయ కిసాన్ కాంగ్రెస్ గ్రామకమిటీ శ్రీ శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన ఏర్పడింది.

ఆల్ ఇండియా రేడియో- హైద్రాబాదు

నోటీసు

నరూర్‌నగర్ ట్రాన్సిమిటింగ్ స్టేషన్, 50 ఎకరాల ఆవరణలో పెరిగిన గడ్డిని కొనుటకై కొనబడి ధర వివరములు, ఈ నెల 20 వ తారీఖులోగా వ్రాయవలెను.

వివరములు కావలసినవారు స్టేషన్ డైరెక్టర్, ఆలిండియా రేడియో, పైగాతాబాదు హైద్రాబాదు లేక స్టేషన్ ఇంజనీరు, ఆల్ ఇండియా రేడియో ట్రాన్సిమిటింగ్ స్టేషన్, నరూర్‌నగర్ అను చిరునామాకు వ్రాసి తెలుసుకోవచ్చును.

నేడే సా॥ 2-30 గం॥ గొప్ప విడుదల.

శ్రీకు, భర్త గొప్ప ఆస్తి మరియు మూర్తీభవించిన ప్రత్యక్షదైవము. దక్షిణ దేశమంతటను రోమాంచము కలుగునట్లు చేసిన చిత్రరాజ్యము.

నారాయన్ అండ్ కం. వారి

'కనవనే కన్‌కండ దైవం'

ఇప్పుడు వెండితెరమీదకు తెలుగు ప్రేక్షకులను ఆనందపరచుటకు వచ్చుచున్నది:

'పతియే ప్రత్యక్ష దైవం'

తా॥ అంజలి- నాగయ్య- లలిత- గణేశన్- మత్తులక్ష్మి, రామస్వామి, గేవాకలర్ నృత్యములను మొదటి పర్యాయము చూచి ఆనందించండి.

చిత్ర టాకీస్ - సికింద్రాబాద్.

ఆటల సమయములు:- 2-30, 6-0, 9-30 గం॥

రాజశ్రీ రిలీజ్.

Cima.)

సెప్టెంబర్ 30 వ తేదీన

బ్రహ్మాండమైన విడుదల.

జమజుడ్ మహల్ కమల్ ప్లాజా

హైద్రాబాదు. హైద్రాబాదు. సికింద్రాబాదు.

ఇంకా చాల ఇతర కేంద్రములలో.

సాహసముగల మోసగాడు పట్టణమునకు వస్తే

క్రూరరాజులు వణకుదురు... రాజ్యములు క్షీణించిపోవును.

యన్. సి. ఫిలిమ్స్ వారి

'మస్తకలందర్'

తా॥ షకీల్, మహిపాల్, తివారి, నూర్‌నాజ్, జానీవాల్కర్.

దర్శకత్వం:- కేదర్ కపూర్. సంగీతము:- హన్స్‌రాజ్ బెహల్.

రాయల్ హైద్రాబాద్. మినర్వా సికింద్రాబాద్. క్రిష్ణ హైద్రాబాద్.

[Screen] మహేశ్వరి పిక్చర్స్ రిలీజ్.

నేటి రాత్రి నేటి రాత్రి

శ్రీ మహావిష్ణు వామనావతార మెత్తిన గాథ.

బాంబె ఫిలిమ్ ప్రొడక్షన్స్ వారి

'వామనావతార్'

(బలిచక్రవర్తి కథ)

తా॥ నరుపరాయ్, త్రిలోకకపూర్, సధూ, ప్రవీణకుమార్, బిపిన్‌గుప్త, రూప్‌లక్ష్మి, యశోధరకట్జు.

దర్శకత్వం:- రామ్. బి. దేశాయ్. సంగీతము:- అవినాష్ వ్యాస్.

పాటలు:- ప్రదీప్. లిరిక్స్:- నేపాలి.

ప్రభాత్ హైద్రాబాదు. ప్యారడైజ్ సికింద్రాబాదు.

[Trupix.] జగత్ పిక్చర్స్ విడుదల.

Edited, Printed and Published by N. Narotham Reddy, M.A., at the Golconda Press for Golconda Publications Ltd., Hyderabad.